

# శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య వర్ణన స్తోత్రమ్

శిరం వజ్రకిరీటం – వదనం శశివర్ణ ప్రకాశం – ఫాలే, కస్తూరి శ్రీ గంధ తిలకం – కర్ణం వజ్రకుండల శోభితం – నాసికా సునాసిక పుష్పదళం – నయన శశిమండల ప్రకాశం – కంఠే సువర్ణ పుష్పమాలాలంకృతం – హృదయే శ్రీనివాస మందిరం – కరం కరుణాభయ సాగరం – భుజే శంఖచక్ర గదాధరం – సువర్ణయజ్ఞోపవీత భూషణం – సర్వాంగే స్వర్ణపీతాంబరం ధరం – పాదం పరమానందరూపం – సర్వపాపనివారితం – సర్వం స్వర్గమయం నామితం శ్రీ వేంకటేశం – శ్రీనివాసం తిరుమలేశం – నమామి శ్రీ వేంకటేశం ॥

గమనిక : పై స్తోత్రమును ఉదయము, సాయంత్రము పఠించి మీ ఇంటిలో ఉన్న శ్రీవారి చిత్రపటమునకు కర్పూర నీరాజనం యిచ్చినచో మీకు సకల శుభములు కలుగుటయే గాక – శ్రీ వేంకటేశ్వరుడు మీ గృహములో స్థిరనివాసుడై యుండును. శ్రీనివాసుడు కలియుగ ప్రత్యక్షదైవము అనుటకు నిదర్శనమును మీరు స్వయంగా ఆచరించి తెలుసుకోండి! నిష్ఠలు నియమాలు ఏమీలేవు. భక్తి శ్రద్ధ ముఖ్యము. అన్ని వర్ణములవారు, అందరు చేయవచ్చును.

# AMERICALO – BHARATEEYULU

**(INDIANS in U.S.A)**

**TELUGU QUARTERLY**

**N.A.T.A. CONVENTION- 2018**

## N.A.T.A. SPECIAL ISSUE 6TH to 8TH JULY, 2018
## PHILEDELPHIA, P.A. U.S.A.


| | | |
|---|---|---|
| **Chief Advisor** | : | **Sri AMBIKA KRISHNA, Film Producer** |
| **Chief Editor& Publiser** | : | **Sri S.V. SUBBA RAO** |
| **Mahila Lokam** | : | **Smt. S.V. RAMANI MANI, B.Sc.** |
| | | **Smt. A.S. VYJAYANTHI DEVI, M.A. (Hindi), M.A. (Eco.), B.Ed. Teacher** |
| **Advisory Board** | : | **Sri PHANI BHUSHAN TADEPALLI, New York, USA** |
| | | **Brahmasri MAREPALLI NAGA VENKATA SASTRY, Founder-VEDA, CA, USA** |
| | | **Sri SUBU GARIKAPATI, New York, USA** |
| | | **Sri RAJU CHINTHALA & Dr. PRASANNA CHINTHALA, Indiana Polis, IN, USA** |
| | | **Sri RAGHU SANKARA MANCHI, Founder Saidatta Peetham (New Jersey, USA)** |
| | | **Smt. SIRI SWARUPA (Bangalore)** |
| | | **Smt. ANOOHITHA SRIPADA** |
| **Technical Director** | : | **Sri S. VISHNU KIRAN, Hyderabad.** |

# AMERICALO BHARATEEYULU

**(INDIANS IN U.S.A)**

## త్రైమాసిక తెలుగు పత్రిక (TELUGU QUARTERLY)

**N.A.T.A. SPECIAL ISSUE 6TH to 8TH JULY, 2018**
**PHILEDELPHIA, P.A. U.S.A.**

Chief Editor & Publisher

**SRI S.V. SUBBA RAO,** Hyderabad. Cell : 8106999895

మీ సలహాలు, సూచనలు, చందాలు పంపవలసిన చిరునామా :

**అమెరికాలో భారతీయులు** (త్రైమాసిక తెలుగు పత్రిక)

**S.V. SUBBA RAO,** President

**Subbarao's Academy of Indian Arts, Hyderbad (Regd.), & USA, Parlakhemundi, Odisha & Chennai**

**Subarao's Educational spiritual & Services Trust (SESST) Hyderabad.**

**NETHRA (The Eye) (Regd.), Hyderabad.**

Cultural & Service Organization for BLIND ARTISTES

**Website : www.worldtelugutrust.org, Hyderbad.**

**www.gitaworld.org, www.shirdisaiworld.com www.alobeelu.org**

**Chief Editor & Publiser**

**AMERICALO – BHARATEEYULU (Telugu Quarterly)**

**125/C, S.R.Nagar, Hyderabad -500 038.**

**Cell: 8106999895, U.S.A. Nos. : 917 – 364-8023 (NY), 517 4104262 (Richmond (VA) )**

**510 6737938 C/o. Shri Sastrygaru (Veda) Raju Chintala 317 – 339 – 7461 (Indiana Polis) IN, USA**

**e-mail : svsubbarao2@gmail.com, svsubbarao@yahoo.com**

**www.americalobharateeyulu.org. www.indiansinusa.net**

| చందా వివరాలు | అమెరికాలో | ఇండియాలో |
|---|---|---|
| జీవిత సభ్యత్వం | 500 డాలర్లు | రూ. 30,000/– |
| సాధారణ సభ్యత్వం | 300 డాలర్లు | రూ. 15,000/– |
| దాతలు | 100 డాలర్లు | రూ. 7,000/– |
| సంవత్సరం చందా | 50 డాలర్లు | రూ. 3,000/– |

(విదేశాలకు పోస్టేజీతో సహా)

**Advertisement Tariff**

| | | |
|---|---|---|
| Back Cover Page (Colour) | Rs. 30,000/- | $ 500 |
| Back Inside Cover Page (Colour) | Rs. 20,000/- | $ 300 |
| Ist Inside Cover Page (Colour) | Rs. 20,000/- | $ 300 |
| Single Middle Page (Colour) | Rs. 15,000/- | $ 250 |

# మా సేవలు

## 'సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్' హైదరాబాద్
## & యు.ఎస్.ఏ., పర్లాకిమిడి (ఒరిస్సా) మరియు చెన్నై



ఎ.ఎస్. వైజయంతిదేవి

మా సంస్థ 1989, జూన్ 16వ తేదీన 'వాస్తు శిల్పి కవి, స్నేహశీలి, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బి.యన్.రెడ్డిగారి అమృత హస్తాలతో ప్రారంభించబడినది. రంగస్థల, సినీ కళాకారుడు, రచయిత, సాంస్కృతిక సారధి, భారత ప్రభుత్వ గేయ నాటక విభాగంలో 25 సం॥లు సేవలందించి, దేశ విదేశాలలో కళాకారులకు వేదిక కల్పిస్తున్న కళాసారధి, శ్రీ శ్రీపాద వెంకట సుబ్బారావుగారి సారధ్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ కళారంగంలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది. 1999 సిన్‌సినాటి (యు.ఎస్.ఏ.)లో జరిగిన తానా మహాసభలలో మా సంస్థ నుంచి "అమెరికాలో భారతీయులు" అనే త్రైమాసిక పత్రికను ఆవిష్కరించటం జరిగింది.

2002 మిలీనియం మహిళా పురస్కారాలు 2002-03లో ప్రముఖ నటుడు డా॥ గుమ్మడి గార్కి స్వర్గీయ అశోక్‌కుమార్ పురస్కారములు, 2003లో డా॥ జ్యోతిశర్మ (కాలిఫోర్నియా, యుస్.ఎస్.ఏ.)గార్కి వైద్యజ్యోతి అవార్డు, హైదరాబాద్‌లో మా సంస్థ ద్వారా సమర్పించాము. 2004లో డా॥ జె. వరలక్ష్మిగార్కి అక్షరజ్యోతి అవార్డు రాజమండ్రిలో ఇవ్వడం జరిగింది. వచ్చే ఉగాది నుంచి అమెరికాలో ఈ అంధుల కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయటంలో శ్రీ యుతులు మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు కాలిఫోర్నియా, శ్రీయుతులు సుబ్బు గరికపాటిగారు వారి శ్రీమతి సీతగారు, సేవాతత్పరుడు శ్రీయుతులు రాజు చింతల వారి శ్రీమతి డా॥ ప్రసన్న చింతలగారు (ఇండియానాపోలిస్) గారు శ్రీమతి హైమారెడ్డి (మాజీ ప్రెసిడెంట్ టి.ఎల్.సి.ఏ. న్యూయార్క్) గారు, శ్రీ శీలంశెట్టి శ్రీనివాస్ (వర్జీనియా)గారు, శ్రీ రఘుశంకరమంచి మరియు వారి శ్రీమతి రోజా (చైర్మన్, దత్తసాయిపీఠం, న్యూజెర్సీ) గారు వీరంతా మా సంస్థని, మా అమెరికాలో భారతీయులు పత్రికని ప్రోత్సహించి చేయూతనిస్తున్నందుకు మా పత్రిక ద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. 2005 పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావుగారి విగ్రహ ప్రతిష్ట సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ మరియు "చైతన్య సంస్థ" పర్లాకిమిడి (ఒరిస్సా) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రముఖ సినీ గాయకులు యస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారి చేతుల మీదుగా జరిగింది. 'నేత్ర' సంస్థ ద్వారా అంధ కళాకారులను ప్రోత్సహించి, వారికి జీవనభృతి కల్పించడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నది.


ఇప్పటి దాదాపు 29 పర్యాయాలు అమెరికా వెళ్ళి అక్కడి మన భారతీయుల, తెలుగువారితో పరిచయం ఏర్పరచుకుని అందరికి స్నేహపాత్రులయిన మా పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వెంకట సుబ్బారావుగారు ఈసారి ఫిలెడెల్ఫియాలో జరగబోయే నాటా జూలై 6-8, 2018 జరిగే మహాసభలకు వెళ్తున్నందుకు వారికి శుభాకాంక్షలు. అమెరికాలో దాదాపు 45 రాష్ట్రాలు పర్యటించిన శ్రీ సుబ్బారావుగారు 2015-2017లో శ్రీ సంపూర్ణానందగిరి స్వామి (లలితాంబికా పీఠాధిపతి) వారి భగవద్గీత ప్రవచనాలు అమెరికాలో ఏర్పాటు చేసి అనేక ప్రవచన కార్యక్రమాలు వివిధ రాష్ట్రాలలో ఏర్పాటు చేసి దిగ్విజయంగా తిరిగి వచ్చారు.

ఇప్పుడు వైభవంగా జరగబోయే నాటా ఉత్సవాలకు శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారు ఫిలెడెల్ఫియాకి వెళ్లి కార్యక్రమాలను మన పత్రికలో విశదీకరించి వచ్చే సంచికలో వచ్చేటట్లు ప్రయత్నం చేస్తున్నారు. వీరితోపాటు ప్రఖ్యాత హరికథా భాగవతారిణి మరియు గొప్ప గాయనీ శ్రీమతి లక్ష్మీమహేశ్‌గారు (కర్నూలు) ఈ మహాసభలకు వీరితోపాటు తీసుకెళ్తు అక్కడ హరికథ కార్యక్రమాన్ని నాటా కల్చరల్ కమిటీవారు ఏర్పాటు చేసిన సమయంలో ప్రదర్శిస్తారు.

డా॥ ప్రేమ్‌సాగర్ రెడ్డిగారికి (నాటా చైర్మన్-2018), శ్రీ రాజేశ్వర్‌రెడ్డి గంగసానిగారు (నాటా అధ్యక్షులు - 2018), శ్రీ రాఘవరెడ్డిగారు (ప్రెసిడెంట్ ఎలక్ట్ నాటా) మరియు శ్రీ చినబాబురెడ్డిగారు (నాటా ట్రెజరర్-2018), శ్రీ ఆళ్ళరామిరెడ్డిగారు (కల్చరల్ చైర్-నాటా 2018) శ్రీమతి సుధారాణి కొండపు గారికి మరియు తదితర కమిటీ సభ్యులకు మా "అమెరికాలో భారతీయులు" పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

- ఎ.ఎస్. వైజయంతిదేవి

# జయం మనదే - ముమ్మాటికీ జయం మనదే



**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

అన్నీ బాగుంటే అనుకున్నది అనుకున్నట్లు అవుతుంటే, ఏ సమస్యా లేకుంటే, ఏ కష్టమూ రాకుంటే ఇంక విషయమేముంది? 'బండరాయి' దెబ్బలు తింటేనే శిల్పమౌతోంది. రాయికి సానపడితేనే, కష్టపెడితేనే వజ్రం అవుతోంది. అకుంఠిత దీక్ష, మొక్కవోని విశ్వాసం, పట్టుదల, కార్యదక్షత, క్రమశిక్షణ ఉంటేనే చరిత్ర పుస్తకంలో మనకో పేజీ ఉంటుంది. సరే... ఇలా చెప్పటం చాలా తేలిక. కాని కార్యసాధకులు చేసి చూపించి అబ్బురపరుస్తారు ప్రపంచాన్ని. ఈ మధ్యే ఎవరెస్ట్ శిఖరాన్ని అతిచిన్న వయస్సులో అధిరోహించారు ఇద్దరు బాల తేజాలు – ఓ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్. ఎక్కడ విన్నా వీరి సాహసయాత్రే. అందరి ఆలోచనలలో వీళ్ళిద్దరే నిండిపోయారు గత కొంతకాలంగా.

వీరి విజయం వెనుక ఉన్న పట్టుదల, కార్యదీక్ష ఎంత గొప్పది. ఏదైనా సాధించాలనుకుంటే ఎంతో ఆత్మ నిబ్బరం ఉండాలి. ఏమీ లేకుండా సాధారణంగా బ్రతికేయాలంటే చాలా తేలిక. 'లేచావా, తిన్నావా, పడుకున్నావా' అంతే. తర్వాత "చచ్చినా" ఎవరూ స్పందించరు. అలాగా అని ఊరుకుంటారు. ఎలాంటి గుర్తింపు లేదు. ఏటికి ఎదురు ఈదే చేపలు గొప్పవి. పోరాట పటిమ ఉన్నవి. మనుష్యులూ అంతే. సాధించాలంటే సాధన చేయాలి. శోధించాలి. స్వప్నించాలి. సాధించాలి. ఏటి నీటిలో కొట్టుకుపోయే 'చేపలు' ఏవో తెలుసా? ఏమి కొట్టుకుపోతాయంటే చనిపోయినవే. మీరు నీళ్ళల్లో చేపల్ని గమనించండి. నీటిలో నీటి ప్రవాహానికి అనుకూలంగా చేప ఈదదు. తనకు నచ్చిన రీతిలో ప్రవాహానికి వ్యతిరేకదిశలోనే ఈదుతుంది. పరిస్థితులలో కొట్టుకుపోయేవాళ్ళు ఈ సమాజంలో చాలామందే ఉంటారు. వారికంటూ ప్రత్యేకమైన లక్షణం ఏమీలేదు.

కాని ఒక్కటి మాత్రం నిజం... మనిషి కావాలనుకుంటే గట్టిగా సంకల్పిస్తే ఆ భగవంతుడు ఆ కార్యసాధనలో సహకరించి విజయం కల్గిస్తాడు. ప్రకృతి సహకరించి ముందుకు నడుపుతుంది. ఆలోచనలు సరిగ్గా ఉండాలి. ఆకాంక్ష స్థిరంగా ఉండాలి. నీ ఆలోచనలే నువ్వు. నీ ఆకాంక్షే నీ మార్గదర్శి. ఏది కోరుకుంటే అదే వస్తుంది. నిమ్మగింజ నాటి మామిడి చెట్టుని పొందలేము. ఏ విత్తనం నాటితే ఆ చెట్టు మొలుస్తుంది. ఏ ఆలోచన బీజం నీ హృదయంలో నాటుతావో అదే చెట్టు ప్రతిఫలంగా వస్తుంది. ఈ విషయం గ్రహించిన ప్రతి ఒక్కరూ మంచి ఆలోచన, మంచి సంకల్పం తీసుకుని ఆదర్శ జీవనం గడుపుతారు. ఎవరూ సామాన్యులుగా మిగిలిపోవాలని అనుకోరు. వారి గురించి వారు గొప్పగానే ఆలోచిస్తారు. అందరూ విజయులు కావట్లేదు గదా! అనే ప్రశ్న తప్పక మన మనస్సులో వస్తుంది. నిజమే. వేలమందిలో ఏ ఒక్కరో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు. కాని, మనం విజయం సాధించిన వారి మాటలు వింటే సామాన్యులకు వారికీ తేడా తెలుస్తుంది. ఐఏఎస్ ర్యాంకర్స్ ఇంటర్వ్యూలలో వారు చెప్తారు. నాకు జీవితంలో ఐఏఎస్ సాధించటంకన్నా వేరేది ముఖ్యం కాదు. రోజుకు 16 గంటలు చదివాను. అనుక్షణం అదే ఆలోచించాను. నిత్యం అదే కావాలని ఆలోచించాను. తపించాను. వచ్చింది. మన కోరిక తీవ్రతనుబట్టి విజయం ఆధారపడి ఉంటుంది. "కోరిక+చర్య=విజయం" ఇదే విజయానికి మూలం.

'ఆలోచన – కోరిక – చర్య = విజయం'. ఇది చాలా సులభం అన్పిస్తుంది. రోజులు గడిచేకొద్దీ పలుచబడి మననుంచి దూరం అవుతుంది. అలా కాకుండా చూసుకునేవారికి తప్పక సిద్ధిస్తుంది. పూర్వకాలంలో మహర్షులు తపస్సు చేస్తుంటే ఇంద్రుడు రంభ, ఊర్వసులను పంపించి తపస్సు భంగం చేయించేవాడని చదివాము. ఇప్పుడు అంతే ఎంతో పట్టుదల ఉండాలి. ఎన్నో ఆకర్షణలు, ఎన్నో ఆటంకాలు – నిశ్చయ సంకల్పం ఉంటే అన్నీ దానిముందు ఓడిపోక తప్పదు. అప్పుడే మనకు విజయం సిద్ధిస్తుంది.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారు



భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారు

గుజరాత్‌లో ఓ మారుమూల గ్రామంలో 'చాయ్' అమ్మే ఓ చాయ్‌వాలా అంచెలంచెలుగా ఎదిగి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ప్రధానిగా అయ్యేంతగా ఎదగటంలో ఎంత నిబద్ధత, క్రమశిక్షణ, దీక్ష ఉంటుందో మనం ఊహించగలం. అసాధ్యాలను సుసాధ్యాలు చేయగల రాజకీయ చతురత, వీటి విజ్ఞాన యుగానికి తగ్గట్టుగా సాంకేతిక నైపుణ్యాలను ఎలా ఉపయోగించాలో తెలిసిన గొప్ప నాయకుడు ప్రధాని "నరేంద్ర దామోదర్‌దాస్ మోడి!".

1950 సెప్టెంబర్‌లో 17వ తేదీన గుజరాత్‌లోని మిహ్సానా జిల్లాలోని వాదెనగర్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. వీరికి నలుగురు సోదరులు. ఒక సోదరి ఉన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఖరీదైన దుస్తులు ధరిస్తారు. అనేక వ్యాసాలు, 3 పుస్తకాలు రచించారు. సొంత ఆస్తి ఏమీ లేదు. సొంత కుటుంబం లేదు. చిన్నతనంలో జసోదాబెన్‌తో వివాహం అయిందని చెప్తారు. కాని వ్యక్తిగత జీవితం అంతగా ఎవరికీ తెలియదు. మంచివక్త. వ్యూహకర్త. తండ్రి దామోదర్‌దాస్ మరణించారు. వీరి తల్లి హీరాబెన్ మోడి. వీరి దగ్గర ఉంటారు. తల్లి అంటే చాలా గౌరవం, ప్రేమ. మోడీ శాకాహారి. ఇంటిలో వీరు మూడో సంతానం. రాజనీతి శాస్త్రంలో ఎం.ఏ. చేశారు. బాలుడుగానే పాక్‌తో యుద్ధ సమయంలో (1960) రైల్వే స్టేషన్‌లో సైనిక సేవలందించారు. సామాజిక స్పృహ కలిగిన మోడీ చిన్నతనం నుంచే అనేక సామాజిక రాజకీయ ఉద్యమాలలో క్రియాశీల పాత్ర పోషించారు. సోదరినితో కలిసి బస్‌స్టాండ్‌లో చాయ్ దుకాణం పెట్టారు. నాగపూర్‌లో ఆర్.ఎస్.ఎస్.లో శిక్షణ పొందారు. చాలా నియమబద్ధమైన జీవితం గడుపుతారు. 1987లో బి.జె.పి.లో చేరారు. చాలా కీలకపాత్ర పోషించారు. 2001లో మొదటిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత చేపట్టారు. విద్యార్థి దశనుంచే పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు" నాయకుడిగా పని చేశారు.

వరుసగా 4 సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై గుజరాత్ రాష్ట్ర అభివృద్ధి సాధించారు. దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. తిరుగులేని నాయకుడిగా నిలిచారు. గుజరాత్ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దారు. అత్యుత్తమ నాయకుడిగా నిలిచి 2014 సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో మే 26, 2014న ప్రధానమంత్రి పీఠాన్ని అధిరోహించారు. సెప్టెంబర్ 14, 2011న నరేంద్ర మోడీ పరిపాలనా సామర్థ్యాన్ని అమెరికా శ్లాఘించటం కూడా వీరి పరిపాలనా దక్షతకు నిదర్శనం. "భారతదేశపు అత్యుత్తమ పాలన, ఆకర్షణీయమైన అభివృద్ధి గుజరాత్‌లో కన్పిస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతిని, అలసత్వాన్ని తొలగించి ఆర్థిక రథచక్రాలను గాడిలో పెట్టారు". అని అమెరికా అభివర్ణించింది. భారతదేశ 15వ ప్రధానమంత్రిగా ప్రజల ఆశీస్సులతో పగ్గాలు చేతబడ్డారు మోడీ.

పరిపాలనా దక్షుడిగా పేరు తెచ్చుకున్నారు. 'స్వచ్ఛభారత్'తో దేశాన్ని స్వచ్ఛంగా చేశారు. ఆర్థిక సంస్కరణల రూపంలో 500, 1000 రూ॥లను రద్దు చేసే నిర్ణయాన్ని తీసుకుని నల్లధనాన్ని నియంత్రించే చర్యలు చేపట్టారు. నల్లధనాన్ని బయట

పెట్టించేందుకు అనేక చర్యలు చేపట్టారు. అంతేగాకుండా సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపబడుతూ భారత ప్రగతి రథాన్ని ముందుకు నడిపిస్తున్నారు. అందుకే ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతూ ఆశీస్సులందిస్తున్నారు. తన జన్మదినం సందర్భంగా 10 ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించారు. 1. స్మార్ట్ సిటీ మిషన్, 2. One Rank One Pension Scheme, 3. Skill India, 4. Atal Pension Yojana, 5. Deen Dayal Upadyaya Gram Jyothi Yojana, 6. Digital India Programme, 7. Pradhan Mantri Suraksha Bima Yojana, 8. Pradhan Mantri Jeevan Jyothi Yojana, 9. Atal Mission for Rejuvenation and Urban Transformation Scheme, 10. Pradhan Mantri Awas Yojana. ఈ పథకాలతో భారతదేశంలోని ప్రతి ఒక్కరు ఏదో విధంగా లాభం పొందుతారు. ఇవేకాకుండా సుకన్య సమృద్ధి యోజన, కౌశల్ వికాస్ యోజన, జన్‌ధన్ యోజన, ముద్ర లోన్ యోజన, నయీ మంజిల్ యోజన, స్వచ్ఛ భారత్ అభియాన్, స్టాండప్ ఇండియా, ఆధార్ కార్డులతో పాన్ కార్డులతో అనుసంధానం లాంటి ఎన్నో ప్రణాళికా రచన జరిగింది. కార్యనిర్వహణ జరుగుతోంది. డిజిటల్ ఇండియా (2014)లో రాబోయే కాలంలో సాంకేతిక విప్లవానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతీ భారతీయుడికి బ్యాంక్ అకౌంట్ ఉండాలనే జనధన్ యోజన అందరికీ బ్యాంక్ జ్ఞానాన్ని కల్గించి భవిష్యత్తులో జరగబోయే పేపర్ కరెన్సీ రద్దుని సూచిస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు గ్రామాలలో అందరికీ బాంక్ లావాదేవీలు జరిపే స్వతంత్రంగా నిర్వహించే అవగాహన వచ్చిందంటే కేవలం ఈ యోజన ఫలితం అన్పిస్తుంది. ప్రతీ ఎం.పి. తమ నిధులలో కొంత భాగాన్ని గ్రామ అభివృద్ధికి కేటాయించాలనే సంసద్ ఆదర్శ గ్రామ యోజన వల్ల ఎన్నో గ్రామాలు లబ్ధి పొందుతున్నాయి. పేద ప్రజల అవసరాలు తీర్చే "గరీబ్ కల్యాణ యోజన". సమర్థవంతమైన "దక్షుడు" ఉంటే పదార్థము వృథా కాదన్నది ఆర్యోక్తి. మంచి నాయకుడు, సేవాభావంతో ముందు నడుస్తూ మార్గదర్శిగా ఉంటే ఆ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సారిస్తుంది. మా పత్రిక ద్వారా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడికి శుభాకాంక్షలు అందిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు




**2017 డిసెంబర్ మాసంలో జరిగిన నాటా సేవా డేస్‌లో భాగంగా చిత్తూరులో జరిగిన నాటా ఉత్సవాల ఛాయా చిత్రం శ్రీయుతులు ఆళ్ల రామిరెడ్డిగారు (కల్చరల్ చైర్ - నాటా 2018 6 నుండి 8, జూలై) మిగతా సభ్యులు పాల్గొన్న దృశ్యం**

# అమెరికా అధ్యక్షులు శ్రీ డొనాల్డ్ ట్రంప్ గారు




**అమెరికా అధ్యక్షులు శ్రీ డొనాల్డ్ ట్రంప్ గారు**

అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా  చాలాసార్లు ప్రయత్నాలు చేసి చివరకు 2015లో సాధించారు డొనాల్డ్ ట్రంప్. 2016 నవంబర్‌లో జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నిక అయ్యారు. జూన్ 14, 1946న అమెరికా రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త, బుల్లితెర వ్యాఖ్యాత రచయిత తర్వాత అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రెడ్ ట్రంప్ – మేరీ అన్నా మెక్‌లాయిడ్ దంపతులకు రెండో సంతానంగా న్యూయార్క్‌లో జన్మించారు. తండ్రి జర్మనీకి చెందినవాడు, తల్లి స్కాట్లాండ్‌కు చెందినది. వీరికి మొత్తం నలుగురు సంతానం. వీరిలో ట్రంప్ రెండోవారు. ఇతని బాల్యం, విద్యాభ్యాసం అంతా న్యూయార్క్‌లోనే పూర్తయ్యింది. 13వ ఏట కొన్ని పరిస్థితుల వల్ల పాఠశాలలో చదువు ఆపి మిలటరీ అకాడమీలో చేరారు. అక్కడే హైస్కూలు విద్య పూర్తి చేశారు. అర్థశాస్త్రంలో డిగ్రీ చేశారు. అమెరికాలోని కుబేరులలో ఒకరుగా స్థానం సంపాదించిన వ్యాపారవేత్త. ఆయన హెూటల్, కేసినో, రియల్ ఎస్టేట్, అందాల పోటీల నిర్వహణ లాంటి ఎన్నో వ్యాపారాలు చేశారు. ట్రంప్ ఆర్గనైజేషన్ అమెరికా వ్యాప్తంగా గోల్ఫ్ కోర్సులను నిర్వహిస్తుంది. అంతే కాకుండా సామాజిక సేవా రంగంలోనూ ఈయనకు ప్రవేశం ఉంది. అమెరికా స్థిరాస్తి వ్యాపారంలలో శిక్షణ కోసం ట్రంప్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. తర్వాత కొన్ని కారణాలవల్ల దీనిని మూసి వేశారు. అంతే కాకుండా 1988లో డొనాల్డ్ ట్రంప్ ఫౌండేషన్ ఒకటి నెలకొల్పారు. ట్రంప్ రాజకీయ ప్రస్థానం పార్టీలు మారుతూ వచ్చింది. మొదట రిపబ్లికన్ పార్టీకి మద్దతున్నిచ్చారు. తర్వాత రిఫార్మ్ పార్టీకి మారారు. తర్వాత డెమోక్రాట్‌గా మళ్ళీ రిపబ్లికన్ పార్టీకి మారుతూ వచ్చారు. అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యారు.

– మిగతాది వచ్చే సంచికలో

**ఎస్.వి. సుబ్బారావు**
చీఫ్ ఎడిటర్ & పబ్లిషర్

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలోనేగాక భారతదేశ రాజకీయాలలోను తనదైన ప్రత్యేక ముద్ర సాధించిన ప్రముఖ పాత్ర కల్గియున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆనాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా నడుస్తున్న ముఖ్యమంత్రి. 1950లో ఏప్రిల్ 20వ తేదీన చిత్తూరు జిల్లాలో నారవారిపల్లె అనే చిన్న గ్రామంలో అమ్మకామ్మ, ఖర్జూరనాయుడు దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. వీరిది సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశారు. తర్వాత 13 జిల్లాల నేటి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా సేవలందిస్తున్నారు. ప్రాథమిక విద్య శేషాపురంలోను, ఉన్నతా విద్య చంద్రగిరిలోని జిల్లా పరిషత్ పాఠశాలలోను, తర్వాత ఆర్థిక శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోను పూర్తి చేశారు. చిన్నతనం నుంచి సామాజిక స్పృహ కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనేవారు. ప్రజాసేవకు రాజకీయాలు సరైనవని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎన్నికలలో చంద్రబాబునాయుడి వ్యూహరచనా చతురత బయటపడింది. చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైయ్యారు. కొంతకాలం రాష్ట్ర చిన్నతరహా అభివృద్ధి సంస్థకు డైరెక్టర్‌గా పని చేశాడు. 1980 నుంచి 83 వరకు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశువర్ధకశాఖ, పాడి పరిశ్రమ, చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రిగా చేశారు. నందమూరి తారక రామారావుగారి కుమార్తె భువనేశ్వరీదేవిని వివాహమాడి తర్వాత కొంతకాలం తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయంగా ఉన్నతస్థాయి నాయకుడిగా సంచనాలకు కేంద్ర బిందువుగా అయ్యారు. సాంకేతిక జ్ఞానాన్ని పెంచుకుని, ప్రతీ విషయాన్ని పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించే గుణంతో పార్టీలో పట్టు సాధించారు. చరిత్ర సృష్టించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో క్రొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జన్మభూమి, నీరు–మీరు, దీపం, శ్రమదానం, పచ్చదనం–పరిశుభ్రత లాంటి కార్యక్రమాల నిర్వహణతో వచ్చిన అనుభవం హైటెక్కు ముఖ్యమంత్రిగా ప్రజలు శ్లాఘించిన నేపథ్యం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆశల వారధిగా నిలబెట్టింది. కొత్త రాజధాని నిర్మాణం సాగుతోంది. మా పత్రిక "అమెరికాలో భారతీయులు" ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు

వయస్సు 60 దాటినా అలుపెరుగని నాయకుడు. అనుకున్నది చేసేదాకా నిద్రపోని కార్యదీక్షాపరుడు. "చెప్పింది చెయ్యాలి". అనే స్వభావం గలవాడు తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు. ముత్యాలల్లాంటి ఇద్దరు పిల్లలు, ఆదర్శ సహధర్మచారిణి శ్రీమతి శోభ. ఇదీ ఈయన కుటుంబం. తర్వాత దినదిన ప్రవర్ధమానంగా తెలంగాణ రాష్ట్రం మొత్తం వీరి కుటుంబంగా మారింది. తెలంగాణ హృదయస్పందనను సాకారం చేసి ఎదురులేని నాయకుడిగా ఎదిగారు. తెలంగాణ రాష్ట్రసమితిని స్థాపించి అందరిని కలుపుకొని ఐక్యత సాధించి తెలంగాణ సాధనలో అనేక శ్రమలకోర్చి నిలిచాడు. "కేసీఆర్"గా సుపరిచితుడు అయ్యారు.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా జూన్ 2 మధ్యాహ్నం 12.57 ని॥లకు 2014 సంవత్సరంలో ప్రమాణ స్వీకారం చేశారు. అంతవరకు ఎన్నో ఆటుపోటులకు గురి యినా మొక్కవోయి పట్టుదల సడలలేదు. 1985న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యునిగా రాజకీయ ప్రవేశం చేసి 2014 వరకు ఎన్నో సోపానాలు ఎక్కి అనుభవం సంపాదించిన రాజకీయ చతురుడు. 17-02-1954న శ్రీ రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలోని చింతమడక అనే గ్రామంలో జన్మించారు.

ఇతడు మొదట తెలుగుదేశం పార్టీలో సభ్యుడు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర సాధన ధ్యేయంగా ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించాడు. 2004లో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసి 5 లోక్‌సభ స్థానాలను సంపాదించారు. తర్వాత యు.పి.ఏ. నుంచి బయటకు వచ్చారు. లోక్‌సభకు రాజీనామా చేసి కరీంనగర్ స్థానం మళ్ళీ పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్‌రెడ్డిపై రెండు లక్షలకు పైగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 15వ లోక్‌సభ ఎన్నికలలో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. సహాయ మంత్రిగా కేంద్ర మంత్రిగా ఎంతో అనుభవం సాధించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై అవగాహన ఉన్న నాయకుడు.

ఎన్నో అభివృద్ధికరమైన ప్రణాళికలతో సంక్షేమం వైపు రాష్ట్ర పాలన సాగిస్తున్నారు. "ఆరోగ్యలక్ష్మి" ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రతీరోజు కోడిగుడ్డు, 5,90 లక్షల మందికి లాభం. 18-20 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం, 36 వేల అంగన్‌వాడీలలో అమలు చేయబడుతోంది. "పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం" ద్వారా సన్న బియ్యం, కోడిగుడ్డు, కూరగాయలు, సాంబారు, ఆకుకూర పప్పు, కిచిడీ లాంటి పోషకాహారం ఇవ్వబడుతోంది. "గ్రామజ్యోతి పథకం" ద్వారా గ్రామీణ అభివృద్ధి జరుగుతోంది. "షీ టీమ్స్" ద్వారా బాలికల రక్షణ పట్ల ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు కరాటే లాంటి యుద్ధ విద్యలు నేర్పించబడుతున్నాయి. బాలికలు స్వయం రక్షించుకునేందుకు శిక్షణ ఇవ్వబడుతోంది. 'తెలంగాణ వాటర్‌గ్రిడ్' పథకం ద్వారా నీటిరక్షణ జరుగుతోంది. 'హరితహారం', 'స్వచ్ఛభారత్' లాంటి కార్యక్రమాలు కూడా సరైన రీతిలో అమలు చేయబడుతున్నాయి. "మిషన్ కాకతీయ" ద్వారా నీటి గుంటలు, చెరువుల పట్ల శ్రద్ధ పెరిగింది. పూడికలు తీయబడ్డాయి. నీటిబొట్టు వృథా కాగూడదంటూ ఒడిసి పట్టే ప్రయత్నం జరుగుతోంది. ప్రజలలోను అవగాహన కల్గించారు. "ఆసరా పెన్షన్ స్కీమ్" ఎందరి కన్నీళ్ళో తుడిచి ధైర్యాన్నిచ్చింది. "తెలంగాణ హెల్త్ కార్డ్స్" వల్ల ఆరోగ్య రక్షణకు సరైన వైద్యం, మంచి హాస్పిటల్స్‌లో చేయించుకునేందుకు అవకాశం కల్గింది. "తెలంగాణ కళ్యాణలక్ష్మి" ద్వారా ఎందరికో వివాహం జరిగి ఆనందంగా ఉన్నారు.

నిత్యనూతనంగా ఆలోచిస్తూ సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న శ్రీ కేసీఆర్‌గారికి మా "అమెరికాలో భారతీయులు" ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**

ప్రధాన సంపాదకులు

# దానశీలి, సహృదయులు, ప్రముఖ సంఘ సేవకర్త డా॥ ప్రేమ్‌సాగర్‌రెడ్డి గారు , యు.ఎస్.ఏ.



డా॥ ప్రేమ్‌సాగర్‌రెడ్డిగారు, యు.ఎస్.ఏ.

'ఇండియాకి వెళ్లలేమండీ. అక్కడ అంతా అవినీతి' 'ఇప్పుడా జనాలమధ్య బతకలేమండి'. 'మన వాళ్లంతే. ఈ జన్మకి మారరు. 'నేను అక్కడే పుట్టానంటే ఆశ్చర్యం వేస్తుంది'.

కొంతమందికి అమెరికా వెళ్లగానే ఇండియా మారిపోతుంది! ఒక్కసారిగా స్వదేశం అంటరానిదైనట్లు మాట్లాడుతుంటారు. పుట్టి పెరిగిన ఊళ్ళో ఒక్కరోజు ఉండాలన్నా ఉక్కిరిబిక్కిరి అయిపోతుంటారు. సొంత ఊరంటే సమస్యలే కనిపిస్తాయి. అయితే, ఆ సమస్యలను రూపుమాపాలని అనుకునే వారు చాలా కొద్దిమంది ఉంటారు. విదేశాల్లోనే ఉంటున్నా స్వదేశంలోని స్వగ్రామాన్ని అభివృద్ధి చేయాలని కలలు కంటుంటారు. అలాంటి కలలేకన్నారు డా॥ ప్రేమ్‌సాగర్‌రెడ్డిగారు.

**కష్టాలు గుర్తున్నాయి**

ప్రేమ్‌సాగర్‌రెడ్డిది నిడిగుంటపాళెం. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలో ఉందీ గ్రామం. అసౌకర్యాల మధ్యే ఆయన విద్యాభ్యాసం జరిగింది. గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేదు. ఇంటి దగ్గర కిరోసిన్ లాంతర్ల దగ్గరే చదువుకునేవారు. ప్రాథమిక విద్య అంతా అలా అలా గడిచిపోయింది. ఆ తరువాత తిరుపతిలో చదువు కొనసాగింది. ఎస్వీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. సహాధ్యాయిని శాంతిరెడ్డిని వివాహం చేసుకుని అమెరికా వెళ్లిపోయారు. కాలిఫోర్నియా సమీపంలో సొంతంగానే ఓ చిన్న ఆసుపత్రిని ప్రారంభించారు. అది అంచెలంచెలుగా విస్తరించింది. అమెరికాలోని ఇతర ప్రాంతాల్లోనూ ఆసుపత్రి శాఖలు ప్రారంభించారు. ఎంతోమందికి ఉపాధి లభించింది. అయితే, ప్రేమ్‌సాగర్‌రెడ్డి ఆలోచనలన్నీ సొంత గ్రామంవైపే ఉండేవి. అమెరికా వచ్చి తాను ఎంత ఎదిగినా స్వగ్రామం మాత్రం తన బాల్యంలో ఎలా ఉండేదో ఇప్పటికీ అలానే ఉంది! ఆ పరిస్థితి ఆయన్ని ఆలోచింపజేసింది. సొంత గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. సేవా కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు.

**విద్యతో మొదలు**

'ఏ గ్రామం అభివృద్ధి చెందాలన్నా విద్యావంతుల సంఖ్య పెరగాలి. అదే అభివృద్ధికి బాటలు వేస్తుంది' అంటారు ప్రేమ్‌సాగర్‌రెడ్డి. అందుకే, ఆయన నిడిగుంటపాళెంలో మొదటగా విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టారు. గ్రామంలోని పాఠశాలకు అదనపు తరగతి గదులను ఏర్పాటు చేశారు. నూతన వసతి గృహంతోపాటూ పాఠశాల నుంచి ప్రధాన రహదారికి సిమెంటు రోడ్డును కూడా వేయించారు. పాత గదుల మరమ్మత్తులు, విద్యార్థులకు కావాల్సిన బెంచీలు... ఇతర సదుపాయాలన్నీ కల్పించారు. గ్రామంలోని పేదల కోసం ప్రభుత్వం పక్కా ఇళ్లను మంజూరు చేసింది. అయితే, ప్రభుత్వం ఇచ్చే సొమ్ము ఇంటి నిర్మాణానికి చాలకపోవడంతో కొంతమంది సొంత ఇళ్లు కట్టుకోలేదు. అలాంటి వారికి ఆర్థిక సాయం చేశారు ప్రేమ్‌సాగర్‌రెడ్డి. దాదాపు 250 మంది దీని ద్వారా లబ్ధి పొందారు. అంతేకాదు, గ్రామంలో వీధులన్నింటికీ సిమెంటు రోడ్లు వేయించారు. వీధికో టీవీ చొప్పున ఏర్పాటు చేయించారు. పటిష్టమైన మురుగునీటి కాల్వల సౌకర్యాన్ని కల్పించారు. రక్షిత తాగునీటిని కూడా ప్రజలకి అందించాలని ప్రేమ్‌సాగర్‌రెడ్డి భావించారు. దాదాపు 50 లక్షల వ్యయంతో నీటిని శుద్ధి చేసే యూనిట్‌ని గ్రామంలో ఏర్పాటు చేశారు. దీని

నిర్వహణ వ్యయాన్ని ఆయనే భరిస్తూ ప్రజలకి శుద్ధిచేసిన తాగునీటిని అందిస్తున్నారు. ఆయన సేవాకార్యక్రమాలు కేవలం ఒక్క ఆ గ్రామానికి పరిమితం కాలేదు. నెల్లూరులోని డీకేడబ్ల్యూ మహిళా కళాశాలకి అదనపు భవనాలని నిర్మించారు. రాష్ట్రంలో ఏ విపత్తు సంభవించినా ఆయన స్పందిస్తున్నారు. వరదల సమయంలో బాధితులకు సహాయం అందించారు.

ఒకప్పుడు ఏ అభివృద్ధికీ నోచుకోని నిడిగుంటపాళెం ఇప్పుడు మండలంలోనే అభివృద్ధి చెందిన పంచాయతీగా ఆవిర్భవించింది. గ్రామ ప్రజలలో విద్యావంతుల సంఖ్య పెరిగింది. ప్రేమ్‌సాగర్‌రెడ్డి దంపతులు ప్రస్తుతం అమెరికాలోనే ఉంటున్నారు. గ్రామంలోని అభివృద్ధి పనుల గురించీ సమస్యల గురించీ తరచూ దగ్గరి బంధువులతో చర్చిస్తుంటారు. క్షేత్రస్థాయిలో సేవాకార్యక్రమాలను కూడా దగ్గరి బంధువులే దగ్గరుండి చూసుకుంటూ ఉంటారు. 'మా ఊరు ఇలా మారుతుందని మేము ఏనాడూ ఊహించుకోలేదు. ఎక్కడో అమెరికాలో మా అభివృద్ధికి పాటుపడుతున్న ప్రేమ్‌సాగర్‌రెడ్డి దంపతుల రుణం తీర్చుకోలేనిది' అంటున్నారు. ఆ గ్రామ ప్రజలు అందుకే, ఆత్మీయంగా ఆ దంపతులిద్దరికీ గ్రామ ప్రజలంతా కృతజ్ఞతాపూర్వకంగా ఓసారి భారీఎత్తున సన్మానం చేశారు. 'మనిషి ఎంత గొప్ప స్థాయికైనా ఎదగొచ్చు. ఎన్ని కోట్ల రూపాయలైనా సంపాదించొచ్చు. కానీ, తనతోపాటూ తనవారిని కూడా అభివృద్ధి పథంవైపు నడిపించాలి. మన గురించి అందరూ గొప్పగా చెప్పుకోవడమే కాదు, మనవారి గురించీ మన ఊరి గురించీ కూడా నలుగురూ మంచిగా మాట్లాడుకోవాలి. ఆదర్శంగా తీసుకోవాలి' అంటారు ప్రేమ్‌సాగర్‌రెడ్డి. ఈయన్ని మరింతమంది ఆదర్శంగా తీసుకోవాలనీ మరిన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆశిద్దాం.

ఆదివారం ఈనాడు సంచిక నుండి సంకలనం

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు




**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో, శ్రీ ఎస్వీ సుబ్బారావు గారి నిర్వహణలో సుబ్బారావు అకాడమి ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్, హైదరాబాద్ వారు విజయవాడ ఘంటసాల సంగీత కళాశాల కళావేదికలో జూన్ 4వ తేదీ 2018న శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారి జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో పాల్గొన్న పర్లాకిమిడి గాయనీ గాయకులు**

# ఆలుపెరగని ఆదర్శవంతుడు మన శ్రీ చినబాబురెడ్డిగారు

## N.A.T.A. Treasurer 2018 (U.S.A.)



శ్రీ చినబాబురెడ్డి

మానవ సృష్టిలో అనేక విచిత్రాలు ఉన్న మాట వాస్తవం. పూర్వజన్మ శుకృతాన్ని బట్టీ ఈ జన్మ రాశి ఫలిస్తుందంటారు పెద్దలు. కొందరు తమ కోసమే జీవిస్తారు. ఇతరుల జోలికి వెళ్లకుండా జీవితాన్ని గడిపేస్తూ ఉంటారు. ఇదీ ఒక రకంగా మంచిదే. తన పనేదో తనది. ఇతరుల విషయాలలో పెద్దగా పట్టించుకోరాదని కొందరు కవి గురజాడగారు చెప్పిన విధంగా స్వంత లాభం కొంత మానుకొని యితరులకు యధోచితంగా ఏదో విజ్ఞాన సహాయపడ్తూ ఉంటారు. ప్రతిఫలం ఆశించరు. కుటుంబంలో ఎంత వ్యతిరేకత వచ్చినా సమాజసేవ మాత్రం మానరు. అలాగని స్వంత వారికి కూడా తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటారు. ఆ కోవకు చెందిన ఉత్తమ లక్షణాలు కలిసి ఇంతో అంతో వీలైనంత సమాజసేవ కోసం నడుం కట్టే వీలైనంత సేవ చేస్తూ ఉండే వ్యక్తీ మన చినబాబురెడ్డిగారు. నిగర్వి, కార్యదీక్షాపరుడు, అలుపెరగని ఆదర్శమూర్తి.

శ్రీ చినబాబురెడ్డిగారు పూతలపట్టు మండలం, తలుపులపల్లె గ్రామం, చిత్తూరు జిల్లాలో జన్మించారు. విద్యాభ్యాసం పూర్తయిన 20 సం॥ల క్రితమే అమెరికా ఉద్యోగరీత్యా రావడం సంభవించింది.

వసుధ కళలపట్ల, సమాజసేవ పట్ల చిన్నప్పటి నుంచి ఆసక్తి మెండుగా ఉండడం వలన అమెరికా వచ్చిన తరువాత కూడా సాంస్కృతిక రంగంలో, సంఘసేవ కార్యక్రమాల్లో ఎంతో కొంత సేవ చేస్తూ పరిణితి పొందారు. అలాగే మన తెలుగు వారంతా అమెరికాలో సంఘీభావంతో మాతృభాషకి, మన సంస్కృతికి సేవ చేద్దామని సంకల్పంతో తానా, ఆటాలు అనే సమాజం శ్రేయస్సు కోసం ప్రారంభించారు.

ఇక్కడ చినబాబురెడ్డిగారు కూడా తన శక్తివంచన లేకుండా స్థానికంగా తెలిసిన కొన్ని సంస్థలకీ, వారు నిర్వహించే కార్యక్రమాలకి యధాశక్తి తోడ్పడుతూ వచ్చారు. వీరు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. రానురాను తను చేస్తున్న ఉద్యోగంతోపాటు సమయం దొరికినప్పుడల్లా స్థానిక సంస్థలకు అనేక విధాల సేవలు అందించారు. వారి సేవలను గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్‌లో (ఆటా)వారు జాయింట్ ట్రెజరర్‌గా బాధ్యతలు అప్ప చెప్పారు. అలాగే బోర్డు ఆఫ్ డైరెక్టరుగా కూడా సేవలందించారు.

2008వ సం॥లో న్యూజెర్సీలో జరిగిన ఆటా మహాసభలలో కో–ఆర్డినేటర్‌గా సేవలందించి ఆ మహాసభలకు దిగ్విజయంగా జరగడానికి తనవంతు బాధ్యత వహించారు. ఆ తరువాత చార్ట్ ఆఫ్ డైరెక్టరుగా 2012 బాధ్యతలు సహకరించి, జాయింట్ ట్రెజరర్‌గా సేవలందించి అందరి మన్ననలను పొందారు.

ఈ విధంగా అలుపెరుగని సేవలందించి అందరికీ తలలో నాలుకలాగా ఉండి ప్రస్తుతం ఫిలెడెల్ఫియాలో జరగబోయే నాల్గవ నాటా తెలుగు మహాసభలకి ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించి అహర్నిశలు కృషి చేస్తూ ఈ మహాసభల నిర్వహణలో

భాగస్వాములై శ్రమిస్తూ "నొప్పించక తానొవ్వక అనే రీతిలో" ఇటు ప్రెసిడెంట్ శ్రీ రాజేశ్వర్‌రెడ్డి గంగసానిగారు, ఇతర కమిటీ సభ్యులతో కలిసి మెలిసి కృషి చేస్తున్నారు.

డా॥ ప్రేమ్‌సాగర్ రెడ్డిగారు (నాటా చైర్మన్-2018), శ్రీ రాజేశ్వర్‌రెడ్డి గంగసానిగారు (నాటా అధ్యక్షులు - 2018), శ్రీ రాఘవరెడ్డిగారు (ప్రెసిడెంట్ ఎలక్ట్ నాటా) వీరి సహాయ సహకారాలు అందించడం వల్లే శ్రీ చినబాబురెడ్డిగారు తనకిచ్చిన బాధ్యతలను నాటా సభల దిగ్విజయం కోసం కృషి చేస్తున్నారు.

గత మూడవ నాటా మహాసభలలో నాటి ప్రెసిడెంట్ డా॥ మోహన్ మల్లంగారి ఆధ్వర్యంలో మెంబర్‌షిప్ కమిటీ చైర్‌గా అవిరళ కృషి చేసి తన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు.

ఫిలెడెల్ఫియాలో ఇప్పుడు జరగబోయే జూలై 6 నుండి 8, 2018 నాటా మహాసభల నిర్వహణలో మిగతా కమిటీ మెంబర్లతో పాటు సేవలందిస్తూ అందరి మెంబర్లలాగే నిస్వార్థ సేవ చేస్తున్న, కృషి చేస్తున్న శ్రీ చినబాబురెడ్డిగారికి, మిగతా కమిటీ సభ్యులందరికి ఆ శ్రీ వేంకటేశ్వరుడు సర్వదా శక్తిసామర్థ్యాలు వీరికిచ్చి ఈ మహాసభలు దిగ్విజయంగా జరగాలని మా "అమెరికాలో భారతీయులు" పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



# SUBBARAO'S ACADEMY OF INDIAN ARTS



Hyderabad (Regd.) & U.S.A., Parlakhemundi (Odisha) & Chennai

AND

# NETHRA (The Eye) (Regd.)

A non-Profitable Voluntary Service and Cultural Organisation for Blind

**Objectives**

- To Promote blind Artistes in the field of music and dance.
- To arrange programmes for them and help financially.
- Arranging cultural programmes by blind artistes in India and Abroad
- To provide welfare measures and needs for the blind artistes such as Education, Health etc.
- To run a school for giving training to the blind artistes by veteran artistes
- To provide them proper shelter, food, clothing, provide instruments and P.A. systmes to the blind artistes.

**KINDLY HELP FOR A GOOD CAUSE**

***For details contact :***

**S.V. SUBBA RAO,** Founder-President Nethra (The Eye), 125/C,
S.R.Nagar, Hyderabad - 500 038. Telangana
Cell : 8106999895, 7036132665 E-mail : svsubbarao2@gmail.com



అమెరికాలో ఆదర్శ దంపతులు

# డా॥ మల్లారెడ్డి పైళ్ల గారు
# శ్రీమతి సాధన గారు

## న్యూయార్క్, యు.ఎస్.ఏ.

అమెరికాలో ఎందరో ఆదర్శ దంపతులు. వారిలో ఒక ఆదర్శ దంపతులు శ్రీ మల్లారెడ్డిగారు. వారి శ్రీమతి సాధనగారు.

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఒక పెద్ద కెమికల్ ఇండస్ట్రీకి అధినేత, అయినా వినయశీలి. నల్లగొండ జిల్లా సుంకిశాలలో జన్మించిన వీరు రసాయన శాస్త్రంలో పి.హెచ్.డి. చేశారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపట్ల ఆసక్తి మెండుగా ఉన్న వీరికి అలాంటి ఇష్టాలే ఉన్న సహధర్మచారిణి లభించటం, ఇద్దరూ కలిసి అనేక సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించటం ఎందరికో ప్రేరణగా నిలుస్తుంది. 'ధనం కన్న మానవత్వం మిన్న' అన్నది ఈ దంపతుల నమ్మకం. తానా, నాటాలకు ఎంతో సహాయ సహకారాలందించటమే గాక, ఎందరికో వీరు చేయూతనిస్తున్నారు. తమ స్వస్థలంలో అభివృద్ధి పనులలో ముందుండి మాతృదేశ ఋణం తీర్చుకుంటున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఒక కళ్యాణ మండపం కట్టించి దైవసేవలో ముందున్నారు. మంచి స్నేహశీలి, వినయం గలవారు, అతిథి సత్కారాలు తెలిసిన వీరి సతీమణి అన్నింటిలో చేదోడు వాదోడుగా ఉంటారు. ఎక్కడ ఉన్నా తెలుగువారు, తెలుగు కోసం తపిస్తారు. తనవారిని వెతుక్కుంటూ అభివృద్ధి చెందుతూ తనవారికి అభ్యున్నతికి చేయూతనందిస్తారు. మాతృదేవిని, మాతృదేశాన్ని మరువరు. మాతృదేశసేవకై ఉద్యమిస్తారు. ప్రతిభతో ప్రపంచాన్ని గెలుస్తారు. ప్రేమతో కుటుంబాన్ని గెలుస్తారు. అటువంటి మహనీయులలో చెప్పుకోదగ్గ మహామనిషి డా॥ మల్లారెడ్డి పైళ్లగారూ మా పత్రికకు నిత్య ప్రోత్సాహకాలు. చేయి చేయి కలిస్తేనే చప్పట్లు అన్నట్లుగా ఇద్దరూ కలిస్తేనే జీవన రథం సాఫీగా సాగుతుంది. అదే ఆదర్శ జంటైతే వారి జీవన రథంతోపాటు జనుల ప్రగతి రథం కూడా సాగుతుంది. ప్రేరణగా నిలుస్తుంది వీరి జంట. వీరిద్దరు దంపతులు ఆదర్శప్రాయంగా నాకు అనిపించి వారి సహాయ కార్యక్రమాల్ని ఎన్నో చూసి వారి గురించి ఈ వ్యాసాన్ని వ్రాస్తూ, మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా వారి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ శ్రీనివాసుడు ఎప్పటికి వారికి సర్వశక్తులు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**, ప్రధాన సంపాదకులు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో సుబ్బారావుస్ అకాడమి ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ హైదరాబాద్ వారు మరియు కళాంజలి (పర్లాకిమిడి) వారు, శ్రీ ఎస్వీ సుబ్బారావు గారు నిర్వహించిన శ్రీ ఘంటసాల ఆరాధన ఉత్సవాలలో భాగంగా సెంచురీయన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన సంగీత విభావరిలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ కోటిగారు, వారి శ్రీమతి జ్యోతి, శతచిత్ర కథానాయకుడు శ్రీ భానుచందర్‌గారు, మాస్టర్ వేణుగారి జ్యేష్ఠ పుత్రుడు ఎం.వి.ఎస్. మూర్తి, మ్యూజిక్ కంపోజర్, మద్రాస్ పాల్గొన్న చిత్రం



శ్రీ రఘుశర్మ శంకరమంచి, శ్రీమతి రోజా


అమెరికాలో ఓ ఆదర్శ దంపతులు

# శ్రీ రఘుశర్మ శంకరమంచి గారు శ్రీమతి రోజాగారు

## సాయిదత్త పీఠం, న్యూజెర్సీ, యు.ఎస్.ఏ.

భారతదేశం కర్మభూమి, పవిత్ర భూమి. ఎందరో సద్గురువులు జన్మించి మానవాళిని ఉద్ధరించేందుకు అవతారం చాలించిన తర్వాత కూడా తమ దృష్టిని శిష్యుల మీద, భక్తుల మీద ప్రశంసిస్తారు. అలాంటి సద్గురువు 'శ్రీ శిరిడీ సాయిబాబా' సమాధి నుంచి భక్తులను కాపాడుతున్న దైవం బాబా. చిన్నతనం నుంచీ ఆ సద్గురువు భక్తుడు రఘు శంకరమంచి. బాపట్లలో శంకర విద్యాలయం వేద పాఠశాలలో ప్రవర, ఆర, వేదల అభ్యసించి పట్టా పుచ్చుకున్నారు. తరువాత ఆంధ్ర యూనివర్సిటీ నుంచి బి.ఏ. పట్టబద్ధులయ్యారు. విజయవాడలో మేరీస్టెల్లా కాలేజీ దగ్గరలో ఉన్న బాబా దేవాలయంలో 1987-94 వరకు పూజారిగా పని చేశారు. తర్వాత దిల్‌సుక్‌నగర్ (హైదరాబాద్) శ్రీ శిరిడీ బాబా మందిరంలో ప్రధాన పూజారిగా 2002 వరకు చేశారు. వారి కాలంలో షిరిడీ బాబా దేవాలయం చాలా అభివృద్ధి చెందింది. 1999లో విశ్వ కళ్యాణ మహాయాగం నిర్వహించి ప్రపంచ కళ్యాణానికి సంకల్పించారు. అనంతరం అమెరికా వెళ్ళి అక్కడ న్యూయార్క్, న్యూజెర్సీలలో బాబావారికి సేవ చేస్తూ ఎందరో భక్త పరమాణువులకీ బాబా లీలలు పరిచయం చేస్తున్నారు. 25 సం॥రాల సాయి సేవ చేసిన తర్వాత శ్రీ సాయిదత్త పీఠం ప్రారంభించారు. సాయిదేవుల సేవలో తరిస్తున్నారు. పూజలు, వ్రతాలు ఎన్నో నిర్వహిస్తున్నారు. 'రఘుజీ'గా అందరికి తలలో నాల్కలాగా సహాయ సహకారాలందిస్తూ ఆధ్యాత్మిక మార్గనిర్దేశనం చేస్తున్నారు. శ్రీ సాయిదేవుల కృపలో ముందుకు సాగుతున్నారు. ఈ రోజులలో తల్లిదండ్రులను ప్రేమతో చూసేవారు, సమయానికి ఆదుకునేవారు అరుదుగానే కనిపిస్తారు. నిజం చెప్పాలంటే మన ఇండియాలోలాగానే అమెరికాలో ఉన్న భారతీయులు ముఖ్యంగా తెలుగువారు తల్లిదండ్రులకు భక్తిశ్రద్ధలతో సేవ చేసే విధానం చెప్పుకోదగ్గది. అలాంటిది శ్రీ రఘుశంకరమంచిగారు తల్లిదండ్రుల పట్ల చూపే ప్రత్యేక శ్రద్ధా భక్తులను నేను స్వయంగా చూసి ముగ్ధుడనైపోయాను. శ్రీ రఘుగారిలాగే వారి శ్రీమతి రోజాగారు అహర్నిశలు కుటుంబం కోసమే కాకుండా ఆ షిరిడి సాయిబాబా సేవలలో ముఖ్యంగా తమ మందిరంలో జరిగే ప్రతి కార్యక్రమంలో భర్తకు చేదోడువాదోడుగా వుంటారు. 4 సంవత్సరాల క్రితం శ్రీ పీఠాధిపతి (కాకినాడ) శ్రీ పరిపూర్ణానందస్వామిగారు శ్రీ రఘుశంకరమంచిగారి పట్ల ఉన్న ఆప్యాయతతో లలితా యజ్ఞాన్ని సాయిదత్త పీఠం ద్వారా చేయడానికి సంకల్పించారు. శ్రీ రఘుశంకరమంచిగారు వారి శ్రీమతి అహర్నిశలు కృషి చేసి ఈ లలితా యజ్ఞానికి అనేకమంది భక్తులను ఆహ్వానించి భక్తి శ్రద్ధలతో నిర్విఘ్నంగా ఆ యజ్ఞాన్ని నిర్వహించి అందరి మన్ననలను పొందడం చెప్పుకోదగ్గ విషయం. ఇదంతా శ్రీ షిరిడి సాయిబాబాగారి చలవేనని దంపతులిద్దరు కొనియాడతారు. వారు మా అమెరికా భారతీయులు పత్రికకు నిత్య ప్రోత్సాహకులు. మా పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. న్యూజెర్సీలో షిరిడీ ఇన్ అమెరికా అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

శ్రీపాద వెంకట సుబ్బారావు
ప్రధాన సంపాదకులు



శ్రీ జయరాం కోమటి గారు

## అమెరికాలో ఆదర్శ పురుషులు
## దానశీలి, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక
## సేవాతత్పరుడు, సహృదయుడు

# శ్రీ జయరాం కోమటి గారు


## కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.

'దాంపత్యాలు పలు విధాలు' అన్నది పెద్దల మాట. ఎందుకంటే 'మన జంట జంటలకే కన్ను కుట్టు కావాలి' అనుకుంటూ ఒకరికి ఒకరు తోడుగా నడిచే జంటలతో పాటు, నీ దారి నీది – నా దారి నాది అనుకునే జంటలూ ఉన్నాయి. ఈ జగతిలో తన హృదయంలోనే లక్ష్మీదేవికి స్థలమిచ్చిన నారాయణుడు, తన శరీరంలో అర్థ భాగాన్నిచ్చిన పరమేశ్వరుడు. ఇద్దరూ ఆదర్శవంతులే. ఇలాగే మన ముందు ఈ కోవకు చెందిన ఆదర్శ జంటలు ఎందరో ఉన్నారు. వారిలో ఒకరు శ్రీ జయరాం కోమటి వారి సతీమణి కల్పన.

తన వ్యాపారంలో ఎంత క్రమశిక్షణ, సేవాభావం, అంకితభావం కల్గి ఉంటారో అంతే ప్రేమ, అనురాగం, బాధ్యత తన కుటుంబ విషయంలో కల్గి ఉంటారు శ్రీ జయరాం కోమటి. మన పెద్దలు చెప్పినట్లు "ఇంట గెలిచి రచ్చ గెలవాలి" ఈయన ఇంట గెలిచారు. గెలిపించిన వ్యక్తి శ్రీమతి. ఆతిధ్యపు చిరునామాగా మారిన 'స్వాగత్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్' వీరివే. 1992లో కాలిఫోర్నియాలో ప్రారంభించబడ్డాయి. తర్వాత ఎన్నో శాఖలుగా విస్తరించాయి. దాని వెనుక ప్రణాళికాబద్ధ కృషి ఉన్నదనటం నిర్వివాదాంశం.

కృష్ణా జిల్లాలో 'వెల్వడం', మైలవరం మండలంలో ఉంది. ఇది వీరి జన్మస్థలం. వీరి తండ్రిగారు మంచి రాజనీతిజ్ఞులు. కోమటి భాస్కరరావుగారు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా మంచి వితరణశీలిగా, సహృదయునిగా, స్నేహశీలిగా, మృదుభాషిగా, సంస్కారిగా, జయరాం కోమటి చాలా మందికి పరిచయం. అమెరికాలో తెలుగు సాంస్కృతిక రథసారథిగా ఎన్నో అద్భుత విజయాలు సాధించారు. తానా, ఆటా, బాటా వంటి సంఘాలకు ఎంతో సహాయ సహకారాలు అందించారు. వీరితోపాటు అన్నీ సేవా కార్యక్రమాలలో వీరి సహధర్మచారిణి ముందుంటారు. ఇది వీరి అదృష్టం. తోడు నీడగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో వెన్నంటి ఉంటూ సమర్థవంతంగా నిర్వహించేందుకు తన పూర్తి సహకారాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తారు ఆమె. వీరు సంతానం మేఘన, రాహుల్, మంచి కుటుంబం. శ్రీ జయరాం కోమటి తన సేవా కార్యక్రమాలు, తన విజయాలు నిర్విఘ్నంగా సాగటానికి తన శ్రీమతే కారణం అంటారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి, తెలుగు భాషాభిరుచి కలిగిన వ్యక్తి. భారత్ అక్షరాస్యత పథకానికి, అమెరికాలో జరిగిన క్రికెట్ టోర్నమెంటకు పెద్ద మొత్తంలో విరాళాలిచ్చిన దాత. విజయవాడలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. తెలుగు అకాడమీ సత్కారం పొందారు. ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ "పరటాల"లో వీరు కట్టించిన మరకత ఆంజనేయ స్వామి దేవాలయం, అందులో 135 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం చూసిన వారిని కట్టి పడేస్తాయి. ఇలాగే ఈ దంపతులిద్దరు కలకాలం అందరికీ ప్రేరణ కల్గిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందిస్తున్నాం. శ్రీ జయరాంగారి సామర్థ్యాన్ని, వీరి ఔన్నత్యాన్ని పట్టుదల కృషి మొదలైన గొప్ప గుణాలు కలిగిన వీరిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు గుర్తించి అమెరికా–ఆంధ్రప్రదేశ్‌కి వారధిగా సేవలందించే ఉన్నత వ్యక్తిగా వీరికి స్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కల్పించారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



శ్రీ రాజు చింతల, డా॥ ప్రసన్న చింతల,
కుమారుడు : అనూప్

## అమెరికాలో ఓ ఆదర్శ దంపతులు

# శ్రీ రాజు చింతల గారు

# డా॥ ప్రసన్న చింతల గారు

## కుమారుడు : అనూప్


## ఇండియానా పోలీస్, యు.ఎస్.ఏ.

'అమెరికాలో భారతీయులు' పత్రిక అమెరికాలో ఎంతో ప్రేమపాత్రమై, చాలామంది పాఠక దేవుళ్ళతో అలరారుతోంది. ఈ పత్రికపై డా॥ ప్రసన్నగారు, రాజుగారు చూపుతున్న అభిమానం, వారి ఆదరణ మరువలేనిది. రాజుగారిల్లు 'హ్యాపి హోమ్'. మంచి స్నేహశీలురు, ముక్త భాషణం వారికే చెల్లింది. అతిథ్యం ఇవ్వటంలో వారికి వారే సాటి.

"రాజు చింతల యింట, చింత లేదు వారింట" అన్నమాట అతిశయోక్తి కాదు. డా॥ ప్రసన్నగారు ఉత్తమ ఆదర్శ మహిళ అని, అనేక దైవ కార్యాలలో పాల్గొంటారని రాజుగారి సహాయ కార్యక్రమాలలో తాను తోడు–నీడగా ఉంటారని ప్రశంసించక తప్పదు. ఇండియానా పోలీస్ హైదరాబాద్ సిస్టర్ సిటీ కమిటీ అధ్యక్షులు. రెండు నగరాల మధ్య దృఢమైన సాంస్కృతి, సాంఘిక, విద్యాపరమైన ఆర్థికపరమైన సంబంధాలు ఏర్పరచి ప్రగతి చేయాలని అద్భుతమైన ఆలోచనకు సాకారం ఈ కమిటీ. ఈ మిషన్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఇండియానా పోలీస్‌ని గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయటం లాభాపేక్ష లేకుండా సిస్టర్ సిటీ కమిటీ తన భాగస్వామ్యంలో ఇండియానా పోలీస్ అభివృద్ధి, అంతర్జాతీయ కేంద్రంగా IAI, GITA లాంటి ప్రాంతీయ సంస్థలతో సంబంధాలు సుస్థిరం చేసుకుని తెలుగు మాట్లాడే వారికి సహాయం చేస్తూ భాషాభివృద్ధితో పాటు సాంస్కృతిక పరిరక్షణ చేసే దిశగా ప్రయత్నిస్తున్నారు. వారు ఎదుగుతూ హైదరాబాద్ సిస్టర్ సిటీనీ అభివృద్ధి చేయాలనే సంకల్పం ప్రశంసించదగ్గది.


ఇండియానా పోలీస్‌లో రాజు చింతలగారి ఆతిథ్యం, వారి ఔదార్యం, ప్రసన్నగారి మంచితనం ఎప్పుడూ గుర్తుండిపోతాయి. వారి సేవా కార్యక్రమాలు, భాషాభివృద్ధి కార్యక్రమాలు వారి సంకల్పాలు విజయవంతం కావాలని ఆశిస్తూ నిత్యం వారి దంపతులు చేసే ప్రతి పని నిర్విఘ్నంగా సాగాలని సమాజానికి ఎంతో ఉపయోగపడాలని మనసా, వాచా కాంక్షిస్తూ మా అమెరికా భారతీయులు ద్వారా శుభాకాంక్షలు అందిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు** ప్రధాన సంపాదకులు

భగవద్గీత విశ్వ ప్రచార పరిషత్
ప్రపంచ సంచాలకులు శ్రీపాద వెంకట సుబ్బారావు
**Bhagavadgita Viswa Prachara Parishat**
World Convenor : S.V. Subba Rao, Hyderabad.
for details contact : 8106999895,
E-mail : svsubbarao2@gmail.com
Website : www.gitaworld.org

# సహృదయులు, శ్రీ సత్యన్నారాయణ స్వామి దేవస్థానం మిల్‌పిటాస్, యు.ఎస్.ఏ , వ్యవస్థాపకులు ప్రముఖ వేదవిజ్ఞానవంతులు, ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర ప్రావీణ్యులు, పరోపకార పరాయణులు బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.



బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.

నీవు ఆధ్యాత్మికంగా పురోగమిస్తున్నావా? ఇతరుల్ని ప్రేమించగలుగుతున్నావా? ఇతరులూ, నీవూ ఒకటేనని భావించగలుగుతున్నావా? నీలో నీవు ప్రశాంతంగా ఉన్నావా? ఆ ప్రశాంతతను అందరికీ పంచుతున్నావా? అంతరంగికంగా ధ్యానంతో, బాహ్యంగా నిస్వార్థ సేవతో ప్రేరణ పొందడమే ఆధ్యాత్మిక ప్రగతి – స్వామి రంగనాథానంద.

స్వామివారి మాటలు అందరికీ ప్రేరణ కల్గిస్తాయి. అలాగే బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, కాలిఫోర్నియా శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి దేవస్థాన వ్యవస్థాపకులుగా, ప్రధాన అర్చకులుగా ఎందరికో ఆధ్యాత్మిక జ్ఞాన సుగంధాలు, భగవంతుని కృపాకటాక్షాలు అందిస్తూ ప్రేరణగా నిలుస్తున్నారు. అంతేగాకుండా అటు అమెరికాలో ఎంతో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు సంస్కృత ప్రచారము సాగిస్తూ, ఇటు స్వదేశమైన భారతదేశంలో తన స్వగ్రామమైన కొత్తగూడెంలో వేదపాఠశాలను స్థాపించి ఎందరికో వేదవిద్యను ఉచితంగా అందిస్తున్నారు. అమెరికాలో కూడా భారత సంస్కృతి సాంప్రదాయాలకు ఊపిరిపోస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సామూహిక సత్యన్నారాయణ స్వామి వ్రతాలు, దేవీనవరాత్రి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉత్సాహవంతులకు వారానికి ఒక రోజు ఉచిత వేదభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతే గాకుండా అంతర్జాలంతో అనుసంధానం ఏర్పరచుకొని వేదమంత్రం డాట్‌కామ్ వెబ్‌సైట్‌లో వీరి వేదపఠనాన్ని కొన్ని మిలియన్ల మంది ప్రపంచవ్యాప్తంగా విని ఆనందిస్తున్నారు.

దేవాలయాలు పవిత్రమైనవి. ఎంతో శక్తియుతమైనవి. మనసుసు శుద్ధి చేసి శాంతి కల్గించే ఓ వేసవి విడిది ప్రదేశాలు. నీకు నేనున్నానంటూ తోడుగ నిల్చే దైవ నివాసం. సత్యదేవుడైన ఆ సత్యదేవుని దేవాలయం. ఆలయం సుందరం కమలా మనోహరం కామితార్థదాయకం విష్టుమ్ (సత్యదేవం) నమస్కృతం నారాయణం శరణం శరణం.

శ్రీ శాస్త్రిగారు శ్రావణ మాసంలో అమ్మవారి పూజలు, శుక్రవార వ్రతాలు, సుహాసినీ పూజలు, భక్తిరస సంగీత నృత్య కార్యక్రమాలు, ఎన్నో సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక జ్యోతులు వెలిగిస్తున్నారు. మా 'అమెరికాలో భారతీయులు' పత్రికకు ప్రోత్సాహకులుగా ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారు. మృదుభాషి, స్నేహశీలి శ్రీ శాస్త్రిగారు ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి భక్తిమార్గం సుగమం చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. వీరు నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని చేదోడువాదోడుగా ఉంటూ వీరి సతీమణి శ్రీమతి జనయిత్రిగారు సహకరిస్తూ అమెరికాలో ఓ ఆదర్శ మహిళగా మంచి పేరు సంపాదించారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

*With blessings from :*

# Sri Satya Narayana Swamy Devasthanam

**Vedic Education & Devotional Academy (V.E.D.A.)**


A non-profit organization for the benefit of the community since 2002
Federal Tax ID : 03-0409475
God is beyond proofs and presumption



**473, LOS Coches St. Milipitas, CA 95035 Ph : 510-6737938**
**Temple Cell No. 408-9717852 Temple Land Line : 408-340-1744**
**Temple website www.siliconvalleytemple.net**

---

*With best compliments from :*



## Brahmasri Marepalli Naga Venkata Sastry Garu,

Founder & Chief Priest
Sri Satyanarayana Devastanam

# అమెరికాలో ఓ అన్నపూర్ణ - శ్రీమతి సుధారాణి కొండపుగారు

## యాష్‌బర్న్, వర్జీనియా, యు.ఎస్.ఏ.



విజయవాడలో శ్రీ ఘంటసాల గానావధానం శ్రీ ఎస్వీ సుబ్బారావు గారి నిర్వహణలో శ్రీ ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహించిన సందర్భంగా శ్రీమతి సుధారాణి కొండపుగారిని సత్కరించిన శ్రీ ఎస్వీ సుబ్బారావుగారు, డా॥ రహమతుల్లాగారు (ఘంటసాల గానావధాని)



శ్రీమతి సుధారాణి కొండపుగారు - యాష్‌బర్న్, వర్జీనియా, యు.ఎస్.ఏ.

శ్రీమతి మేడపాటి గంగారత్నంగారు, శ్రీ మేడపాటి సత్యనారాయణగారు శ్రీమతి సుధారాణి కొండపు గారి తల్లిదండ్రులు. వారి భర్త శ్రీ కరుణారెడ్డిగారు. వీరికి ఏడుగురు అక్కచెల్లెళ్లు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమారులకు వివాహమై అమెరికాలో స్థిరపడి తల్లిదండ్రులను చాలా ప్రేమగా చూసుకుంటున్నారు. స్త్రీ అంటే మాతృమూర్తి అని అందరికీ తెలుసు. ఈ భూగోళంలో ఏ దేశపు ఆడపడుచు అయినా చాలావరకు అదే రీతిలోనే ఉంటారు. కొందరు తమ సంసారం వరకే పరిమితమై ఇల్లు, పిల్లలు, సంసారం, కొంతవరకు సమాజం మీదనే ఎక్కువ దృష్టి పెడతారు. గృహిణులుగా ఉంటూనే సంసారం చక్కదిద్దుకొని పిల్లల ఆరోగ్యం భర్త ఆరోగ్యం, పిల్లల చదువు, వాటి మీద ఎక్కువ దృష్టి ఉంటుంది. ఒక్కక్షణం కూడా తీరిక లేకుండా జీవితాన్ని గడుపుతారు.

ఇక అమెరికా విషయానికి వస్తే ఇటు భర్త, పిల్లలు, వాళ్లకి అన్ని సదుపాయాలు సమకూర్చడంతోపాటు తాము కూడా ఏదో ఓ ఉద్యోగం చేస్తూ బిజీ బిజీగా ఉంటారు. ఇద్దరూ సంపాదిస్తే గాని అమెరికాలోనే కాదు ఇటు ఇండియాలో కూడా కష్టతరమే.

అమెరికా వెళ్లి సంసారాలు చేసుకుంటూ అన్ని పనులూ చేసుకుంటూ, ఇటు షాపింగ్ దగ్గర నుండి అటు పిల్లల స్పోర్ట్స్ వరకూ ఎంతో శ్రద్ధ వహిస్తారు.

యాంత్రికమైన జీవితాన్ని గడుపుతూ కూడా ఇటు సామాజిక జీవనాన్ని కొందరు వదిలిపెట్టరు. అంటే సొసైటీ ఫంక్షన్స్‌లో పాల్గొనడం, తానా, ఆటా, నాటా, నాట్స్ మొదలైన ప్రముఖ సంస్థలలో తమ పిల్లలకై నృత్యాలలో, సంగీతంలో తర్ఫీజు యిప్పిస్తూ స్టేజీ మీద పిల్లల ఆటపాటలు చూసి మురిసిపోయే తల్లులు ఎందరో అమెరికాలో ఉన్నారు.

అంతే గాకుండా మన దేశం నుంచి వచ్చిన కళాకారులకీ, కవులకీ, గాయకులకీ, నటీనటులకు ఆతిథ్యం యిచ్చి వారు పాల్గొనే కార్యక్రమాలకు ఎంతో తోడ్పడతారు.

ఇలా గృహిణిగా ఉంటూ సంసారాన్ని చక్క దిద్దుకుంటూ ఎంతో కొంత సమాజసేవ చేయడానికి నడుం కట్టి శ్రమిస్తారు కొందరు స్త్రీమూర్తులు.

ఆ కోవకు చెందినవారే కొండపు సుధారాణిగారు. వీరు అమెరికాలో వర్జీనియాలో యాష్‌బర్న్ అనే పట్టణంలో ఉంటారు.

కళలపట్ల, సంగీత, నృత్య కళాకారుల పట్ల ఇంతెందుకు అన్ని లలిత కళలపట్ల వారికి అమితమైన మక్కువ. ఏ కార్యక్రమాన్ని సాధారణంగా వదిలిపెట్టరు.

వారికి తెలుగు భాషపట్ల విపరీతమైన అభిమానం. అందుకనే గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దాదాపు 100 మందికి తెలుగు పాఠాలు నేర్పిస్తూ వారికి మన సంప్రదాయాలు, భక్తి భావాలను పిల్లలకి నేర్పి వారికి సత్ప్రవర్తన కలిగే విధంగా శ్రమిస్తారు. వచ్చిన ప్రతి కళాకారుడికి కడుపు నిండా భోజనం పెట్టి ఆదరించి, సహాయం చేయడంలో వీరికి వీరే సాటి. అందుకే వీరికి అమెరికా అన్నపూర్ణ అని అందరూ కొనియాడతారు.

గృహిణిగా తమ బాధ్యతలకన్నా ఇలాంటి సమాజ సేవ పట్ల మన భాషాభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తారు.

వారికి కావలసినది పిల్లలు భవిష్యత్తు, అందుకే స్వంత లాభం చాలా వరకు మానుకొని యిలాంటి సమాజ సేవ కార్యక్రమాలపట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. వారికి కావలసినది పొగడ్తలు కాదు. వారు పిల్లల ప్రగతినే ఆశిస్తారు.

2015వ సం॥లో నాటా సేవాడేస్‌కి వీరు వచ్చినప్పుడు తిరుపతిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఒక అంధ విద్యార్థి అర్థించగానే ఆ అబ్బాయి విద్యకు యధోచితంగా సహాయం చేసి అందరిచేత సెహ్‌భాష్ అనిపించుకున్నారు. ఇలాంటి గుప్తదానాలు ఎన్నో చేశారు. అది వీరి ప్రత్యేకత.

ఇండియాకి వీరు ఎప్పుడు సెలవుల్లో వచ్చినా ఏ మంచి కార్యక్రమానికైనా పిలవగానే ఎన్ని పనులున్నా సరే అవి పక్కనబెట్టి ఆ కార్యక్రమంలో పాల్గొని అక్కడి వారికి సహాయపడతారు.

నా అనుభవంలో విజయవాడలో మార్చి 12 2018న శ్రీ ఘంటసాల గారి గానావధానం శ్రీ ఘంటసాల సంగీత కళాశాల కళావేదికలో నిర్వహించిన సమయంలో డా॥ రహమతుల్లాగారు అవధాన కార్యక్రమం నిర్వహించినప్పుడు నేను ఆహ్వానించగానే నా ఆహ్వానాన్ని మన్నించి విశాఖపట్నం నుంచి విజయవాడకు వచ్చి ఈ కార్యక్రమంలో పృచ్ఛకురాలుగా పాల్గొని ఆ కార్యక్రమానికే ఎంతో వన్నె తెచ్చారు.

నాటా తెలుగు మహాసభలు జూలై 6 నుండి 8 వరకు 2018న ఫిలడెల్ఫియాలో జరుగుతున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. వీరు ఈ సంస్థలో కూడా తన వంతు సేవలందిస్తూ ఈ మహాసభలకు ఉమెన్ ఫోరంలో ముఖ్యురాలిగా వుంటూ ఈ మహాసభల దిగ్విజయానికి మిగతా కమిటీ సభ్యులతోపాటు వీరు కూడా ఎంతో కృషి చేస్తున్నారు.

ఎన్ని స్వంత పనులున్నా అవన్నీ పక్కనపెట్టి ఓ కళాభిమానిగా, సాహితీ సదస్సులలో పాల్గొంటూ అందరినీ ఉత్సాహపరిచే ఉన్నతమైన సంస్కారం వీరిది.

ఇటువంటి ఆదర్శ మహిళలు అమెరికాలో ఉండబట్టి మన కళాకారులుగాని, సాహిత్యవేత్తలు గాని, నాటా మహాసభలలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహం కలుగుతుందన్న మాట వాస్తవం.

వారు... మిగతా నాటా కమిటీ మెంబర్ల కృషితో ఈ మహాసభలు దిగ్విజయంగా జరగాలని, ఇటువంటి మాతృమూర్తికి సంఘ సేవకురాలకి కళపోషకురాలకి మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



డాక్టర్ పోలవరపు రాఘవరావు గారు
శ్రీమతి డా॥ తులసిగారు, న్యూయార్క్, యు.ఎస్.ఏ.

అమెరికాలో ఓ ఆదర్శ దంపతులు

# డాక్టర్ పోలవరపు రాఘవరావు గారు శ్రీమతి డా॥ తులసిగారు

## న్యూయార్క్, యు.ఎస్.ఏ.

డా॥ తులసిగారు, గైనకాలసిస్ట్, మంచి హస్తవాసి ఉన్న డాక్టర్. డాక్టర్ రాఘవరావుగారు ప్రఖ్యాతి చెందిన ఆర్థోపెడిక్ వైద్యులు. చాలా భాషలు మాట్లాడగలరు. పోలిష్, చైనా, బెంగాలి, రష్యన్, స్పానిష్, ఇంగ్లీషు, హిందీ, తెలుగు, రోగులు ఏ భాషలో వారి బాధలు చెప్పినా సరైన రోగనిర్ధారణ చేసి అనారోగ్యం దూరం చేయగలరు. బ్రోక్లిన్ హాస్పిటల్‌లో వీరు సేవలు అందిస్తున్నారు. వీరిద్దరికి మా పత్రిక ద్వారా శుభాభినందనలు తెలియజేస్తున్నాం. వీరిని మా పాఠకులు పరిచయం చేయటం అదృష్టంగా భావిస్తున్నాము. డా॥ రాఘవరావుగారు ఎంతటి గొప్ప వైద్య నిపుణులో, వారికి ధీటుగా వారి సతీమణి డా॥ తులసిగారు గొప్ప వైద్యురాలు. విద్యాసంపన్నురాలు. దానశీలి. శ్రీ బసవరామతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు ముఖ్య సలహాదారుగా వీరివురు దంపతులు విశేష సేవలను అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. అభినందనీయం. అంతే గాకుండా సాంస్కృతిక, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అమెరికాలో ఎక్కడ జరిగినా వీలైనంత వరకు పాల్గొనడమే కాకుండా 'తానా', 'ఆటా', 'నాటా' వంటి సంస్థలకు చేయూతనందిస్తూ ఎవరికి కష్టమొచ్చిన మేమున్నామని ధైర్యం చెప్పి వీలైనంత ఆర్థిక, సేవ, సహాయాలు అందిస్తూ ఉండడం గొప్ప విశేషం. అంతేగాకుండా డా॥ తులసిగారు వారి వైద్య వృత్తికి ఎంత ప్రాధాన్యమిస్తారో, అలాగే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా పాల్గొని ముఖ్యంగా ఇండియా నుంచి వచ్చే స్వామీజీలకు అన్ని విధాలా సహాయపడుతూ ప్రవచనాలు కూడా ఏర్పాటు చేసి, వారితోపాటు ఇతరులు కూడా ముందుకు వచ్చి వారికి వారి పీఠాలకి తగు రీతిలో ఆర్థిక సహాయం చేయడానికి ఎంతో కృషి చేస్తారు ఈ మహాతల్లి. నిజంగా ఇటువంటి వారు మన సంఘంలో ముఖ్యంగా అమెరికాలో ఉండడంవల్లే ఇంకా మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. వీరు మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్య ప్రోత్సాహకులు. మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా ఈ ఆదర్శ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**, ప్రధాన సంపాదకులు

అట్లాంటా, యుఎస్ఏకి చెందిన మిస్టర్ వెంకీ పోతుల తెలుగువాడై హాలివుడ్‌లో నటనలో శిక్షణ కోర్సు పూర్తి చేసుకొని ఇటు నటనలోను, అటు ఎడిటింగ్‌లోను ఎన్నో చిత్రాలు చేసి తనకు తానే సాటి అనిపించుకుంటున్న ఉత్తమ నటుడు, వినయశీలి. శ్రీ చండీష్ పోతులగారు, శ్రీమతి విజయలక్ష్మిగారి జ్యేష్ఠ పుత్రుడు తను నటించిన చిత్రంలో ఒక ఛాయా చిత్రం





కుమారుడు శ్రీరామ్, శ్రీ సుబ్బు గరికపాటి, శ్రీమతి సీత, కుమార్తె శ్రీలక్ష్మి
న్యూయార్క్

అమెరికాలో ఓ ఆదర్శ కుటుంబం

# శ్రీ సుబ్బు గరికపాటి గారు వారి శ్రీమతి సీత గారు

## న్యూయార్క్, యు.ఎస్.ఏ.

"ఒకరికి ఒకరు తోడు" – 'తోడంటే' ఏమిటని ఎవరో అడిగితే మనసు మాట చెప్పుకునే "ఆత్మీయ స్నేహం" అని సమాధానం వచ్చింది. అలాంటి జంట "సీత–సుబ్బు"గారు.

వారిద్దరూ ఒకటి. వారి అభిప్రాయాలు, అభిరుచులు వేరు. ఉద్యోగాలు వేరు. కాని వారిద్దరూ ఒకటి. ఒకరిపై ఒకరు తరగని అభిమానం, గౌరవం, ప్రేమ. ఇద్దరూ ఒక్కటిగా నడుస్తారు. సేవా కార్యక్రమాలకు ముందుంటారు. ఎవరైనా సహాయం అడిగితే కాదనరు. మంచి స్నేహశీలురు. ఇద్దరినీ చూస్తే 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అంటారు. వారిద్దరూ, వారికిద్దరు, పిల్లలు ముత్యాలు. అమ్మనాన్నంటే గౌరవం. ఇండియా నుంచి వచ్చే వారిని ఆదరించి ఆతిథ్యమిస్తారు. ఆమెని చూస్తే మళ్ళీ చూడాలన్పించేత వినయం కన్పిస్తుంది ఆమెలో. మంచి మాట తీరు, మృదు భాషణం ఆమె సొంతం. అమెరికాలో పిల్లలకు తెలుగు నేర్పిస్తూ, సంగీత సాహిత్య నృత్యాల మీద మక్కువ కల్గిస్తూ మన సాంస్కృతిక సౌరభాలను ఇనుమడింపజేస్తున్నారు ఆమె. అన్నింటా తానై ఉంటూ అతిథి అభాగ్యతలనాదరిస్తూ స్నేహశీలిగా ప్రశాంతంగా ఉంటారు ఆయన. ఒక్కసారి ఆయన్ని కలిసి మాట్లాడితే, ఇట్టే ఆయనకు స్నేహితులై జీవితంలో మరచిపోలేని సన్నిహితులవుతారు. ఎవరైనా, వాళ్ళ అబ్బాయి మంచి గాయకుడు. చిన్న వయస్సులోనే షిరిడి సాయిబాబావారి మీద, శ్రీ వేంకటేశ్వరస్వామి మీద తన మధుర స్వరంతో గీతాలు ఆలపించి ఆడియో క్యాసెట్‌లను రూపొందించడం జరిగింది. ఇది అటు అమెరికాలో ఇటు ఇండియాలో కూడా బహుళ ప్రచారం పొందింది. అమ్మాయి చదువుల సరస్వతి, చక్కని చుక్క. ఇదంతా తెలిసాక వాళ్ళెవరో తెల్సుకోవాలనుకుంటున్నారు కదూ! వాళ్ళే "గరికపాటి సుబ్బు, సీత"గారు. కుమారుడు శ్రీరామ్, కుమార్తె శ్రీలక్ష్మి. అహర్నిశలు చదువుకునే మనస్తత్వాలు. అలా శ్రమించి ఇద్దరు అమెరికాలో మెడికల్ సీట్స్, మెరిట్‌తో సంపాదించడం చాలా విశేషం. ఇది అందరు గొప్పగా చెప్పుకుంటారు. ఎందుకంటే ఇది చాలా అరుదైన, ఆశ్చర్యకర విషయం. దీనికి సుబ్బుగారి దంపతులు క్రమశిక్షణగా పెంచడమే కారణం. వీరు ఎంత ఎత్తు ఎదిగినా స్వదేశాన్ని స్వభాషని స్వస్థలాన్ని స్వసంస్కృతిని మరువలేదు వీళ్ళు. అక్కడ కూడా భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల మక్కువ గల్గి ఎందరికో మార్గదర్శనం చేస్తున్నారు. ఇద్దరూ వారి వారి ఉద్యోగ నిర్వహణలో చాలా 'బిజీ'గా ఉంటారు. కాని సహాయ సేవా కార్యక్రమాలలో ముందుంటారు. వారి దగ్గర అన్నింటికి ఒక ప్రణాళిక ఉంటుంది. సమయం దొరుకుతుంది. అలా ప్లాన్ చేసుకుంటారు. అతిథులను ఆదరించటంలో ప్రత్యేక శ్రద్ధ. ఇంటి నిర్వహణలో వారి నైపుణ్యం. ఇవన్నీ కలసి వాళ్ళ ఇంటిని "హ్యాపీ హోమ్" చేస్తాయి. వారికి ఎందరినో అభిమానులను చేస్తాయి.

ఇలాగే కలకాలం వారిద్దరూ లక్ష్మీనారాయణులుగా సంతోషంగా కాలం గడపాలని, మరెన్నో సేవా కార్యక్రమాలు వీరి నిర్వహణలో జరగాలని ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నాం. సుబ్బుగారి తండ్రిగారు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్. చాలామంది అభిమాన విద్యార్థులున్న ఆదర్శ ప్రొఫెసర్‌గా పేరు తెచ్చుకున్నారు. సీతగారిది మంచి కుటుంబం. ప్రేమాప్యాయతలతో వారి ఇల్లు సదా నిండుగా ఉంటుంది. ఈ ఆదర్శ జంట కర్తవ్య పాలనకి ఆదర్శంగా, ప్రేరణగా నిలుస్తారు. మా అమెరికాలో భారతీయులు పత్రికకు మంచి ప్రోత్సాహకులు. వారి సంపూర్ణ సహకారాలు అందిస్తారు. టి.ఎల్.సి.ఏ.లో వీరి సేవలు మరిచిపోలేనివి. వారి కుటుంబానికి మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**, ప్రధాన సంపాదకులు

# వినయశీలి డా॥ డి. విజయభాస్కర్ గారికి వినమ్ర సుమమాల



**డా॥ డి. విజయ్‌కుమార్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు

ఓ మహనీయ!
తెలుగు భాష ఫరిఢవిల్లుటకు
తెలుగు సాహితీ వనం
నిరంతరం సుస్వారభాలు వెదజల్లుటకు
తెలుగాక్షరాలు నవయవ్వన కోమలాంగులై
ఆంధ్ర సాహితీ వేదికపై నర్తించుటకు
తెలుగు రచనలు, వెలుగు రేకలై
చైతన్య దీపికలు ప్రసరించుటకు
ప్రపంచ దేశాలలో
ఏ మూలన, ఏ తెలుగువాడున్నా
ఇది మా తెలుగు భాషా గొప్పదనం
అని ఆనందిస్తూ... ఆస్వాదించుటకు
మీరు చేస్తున్న కృషి అనన్య సామాన్యం
ఓ విజయభాస్కరా!
మీరు మరో కృష్ణదేవర!!
మీకివే తెలుగు హారతులు

ఓ భాషా జ్ఞాని!
కథా, కవిత, కథానిక, నవల, నాటకం
ఒకటేమిటి, తెలుగు సాహితీ క్షేత్రాన్ని
సుసంపన్నం చేస్తూ...
మీరు రాసిన ప్రతి పదం
సమాజ హితం, అభ్యుదయ పథం

ఓ కళాబంధు!
కళన్నది నిత్యప్రేరణని
కళాకారుని మదిన జ్వలించే
సాహితీ ప్రజ్వలనకాంతులే
సమాజానికి మార్గనిర్దేశాలని
ప్రతి కళాకారునికి వెన్నుదన్నుగా
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ద్వారా)
మీరందిస్తున్న సహకారం
ప్రతి మదిలో నిత్య స్మరణీయం
ఓ దయా సింధు!
చితికిన కళాకారులకు
బ్రతుకు లిస్తూ,
ఆగిన ఆ కలాలు, గళాలు
మరల తెలుగు సాహితీ వీధులందు
తమ పూర్వ కళావైభవం
మరల చాటుకునేందుకు
మీరందిస్తున్న అభయహస్తం
సదా ముదావహం

ఓ స్నేహశీలి!
తెలుగు భాషా సాంస్కృతిక సంచాలకులుగా
అటు ప్రభుత్వానికి, ఇటు కళాకారులకు
మధ్య మధురమైన వారధిగా నిలిచి
తెలుగు సంస్కృతీ గొప్పదనం
ప్రపంచ వేదికపై చాటి చెబుతున్న ఘనత
వేనోళ్ల పొగడినా తరగదు
మీరు తెలుగు కళామతల్లి కంఠాభరణం
తెలుగు సాహితీ లోకాన అరుదైన ఆణిముత్యం
మీకివే తెలుగాక్షర సుమమాల
మా "అమెరికాలో భారతీయులు" పత్రిక ద్వారా మీకు
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



అభిమానంతో...
**బి.వి. శంకరనారాయణ**
పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా,
ఆంధ్రప్రదేశ్, ఇండియా.

# అమరావతి అపురూపాలు



"We have created history as we laid the foundation for our "Amaravati" - the peoples capital on 22nd October 2015. We aspire to make Amaravati a true people's capital, a destination of opportunities and a city of the future Amaravati beckons us to rededicate ourselves in this mission. I invite you to join me in building our Praja Rajadhana 'Amaravati' brick by brick" అంటూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు "నా ఇటుక – నా అమరావతి" పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా నిర్ణయించబడిన ఈ ప్రాంతానికి చాలా పురాతన చరిత్ర ఉంది. క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం నుండి క్రీస్తు శకం 3వ శతాబ్దం వరకు భారతదేశంలో దాదాపు 60 శాతాన్ని (అంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక ప్రాంతాలు) పరిపాలించిన శాతవాహన సామ్రాజ్యానికి రాజధాని అయిన ధరణికోట ప్రస్తుత కొత్త రాజధాని ప్రాంతంలోనే ఉంది. కృష్ణానది ఒడ్డున గుంటూరు జిల్లాలో ఉంది. అమరావతిలో నిర్మిస్తున్న ధ్యాన బుద్ధ విగ్రహం భవిష్యత్తులో చాలా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. అమరావతిలో బౌద్ధ మహాస్తూపం, ఎంత గొప్పదో అందరికీ తెలుసు. అమరావతిలోని అమరేశ్వర స్వామివారి దేవాలయం అమరారామం పేరుతో గొప్ప శైవ క్షేత్రంగా ఎందరో భక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతోంది. వేల సంవత్సరాల ప్రాచీన చరిత్రగల ప్రాంతమిది. ప్రాచీన శాసనాల ప్రకారం ఈ పట్టణానికి ధాన్య కటకము అనే పేరు ఉన్నట్లు తెలుస్తుంది. అమరారామం పంచారామాలలో ఒకటి. అందువలననే ఈ ప్రాంతానికి అమరావతి అని పేరు వచ్చిందని చెప్తారు.


ఈ పట్టణము జైన, బౌద్ధ మతాలకు కూడా ఎంతో ప్రసిద్ధమైంది. శాతవాహనులకు ఇది రాజధాని. గౌతమ బుద్ధుడు కాలచక్ర ప్రక్రియను ఇక్కడే బోధించారని అంటారు. శాతవాహనులలో గొప్పవాడిగా ప్రసిద్ధి పొందిన గౌతమీ పుత్ర శాతకర్ణి ఈ నగరాన్ని చాలా అభివృద్ధి చేశారని చెప్తారు. వీర భూమి, పుణ్య భూమి అమరావతి.

చాలా ప్రణాళికాబద్ధంగా ఈ రాజధాని నిర్మాణం అతి వేగంగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి సింగారించుకుని తయారవుతోంది. మా పత్రిక "అమెరికాలో భారతీయులు" ద్వారా శుభాకాంక్షలు అందజేస్తున్నాం. ఇటుక–ఇటుకలో ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరికలు, అభివృద్ధి ప్రణాళికల కలలు ఉన్నాయి. ఇదో గొప్ప చారిత్రక కట్టడంలా తయారవ్వాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. వారి ఆశలన్నీ సాకారమవుతున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణం అపురూపంగా నిలుస్తుంది.

# గతమెంతో ఘనకీర్తి - భవితెంతో భవదీప్తి



శాతవాహన శకం



ఆర్.వి. రామారావుగారు

ఆఫ్రికా, ఈజిప్ట్ ప్రాంతాలవారి అద్భుత నిర్మాణ కౌశలం, పర్షియన్ల పాలనా పటిమ, చైనీయుల ఉత్పాదకతా నైపుణ్యం, అరబ్బుల దండయాత్రల సామర్థ్యం, తెలుగువారి సంస్కృతీ ప్రాభవమే మానవజాతి ఇంతవరకు సాధించిన విజయాలకు తార్కాణం. అంటే విశ్వమానవుడి విజయ పరంపరలో తెలుగువారిది అగ్రాసనాధిపత్యమే.

ఒక జాతి చరిత్రకు, సంస్కృతికి మూలాలు వెదకడం సులభం కాదు. స్థూలంగా కొన్ని ఆనవాళ్లు మాత్రం పట్టుకోగలం. చరిత్ర, సంస్కృతి ఒక పరిణామక్రమం వల్ల అస్తిత్వంలోకి వస్తాయి తప్ప అవి ఎప్పుడు ఎలా ప్రారంభమయ్యాయో గిరగీసినట్లు చెప్పలేం. ఏ జాతి చరిత్ర, సంస్కృతి అయినా నదీ ప్రవాహం లాంటిదే. వాగులు, వంకలు, సెలయేర్లు, ఊటలు, జలాలు అనేకం కలిసి ప్రవాహక్రమంలో నదిని విస్తరింపజేసినట్టే భిన్న తెగల, గణాల, సహజీవనం ఒక జాతిగా రూపొందవచ్చు.

మనకు చరిత్రను పదిలపరిచే అలవాటు తక్కువ. చారిత్రక అంశాలను క్రోడీకరించి జాగ్రత్త చేయడం మీద అంత శ్రద్ధ లేదు. పశ్చిమ దేశాల ప్రభావం వల్ల చరిత్రను గ్రంథస్తం చేసే విధానాన్ని అలవరచుకున్నాం. అయితే చరిత్ర రచనలో పశ్చిమ దేశాల వారి నుంచి మనం అలవరచుకున్నది రాజుల, సామ్రాజ్యాధిపతుల యుద్ధాలు, జయాపజయాల తబ్సీళ్లు మాత్రమే చరిత్ర అన్న మాయలో పడిపోయాం. ప్రజలే చరిత్ర నిర్మాతలు. కానీ ఈ రకమైన జనజీవన చరిత్ర మనకు చాలా తక్కువ. అంటే సాంఘిక చరిత్ర మీద సురవరం ప్రతాపరెడ్డి, కంభంపాటి సత్యనారాయణ వంటి కొద్దిమందికి మినహా అట్టే ధ్యాస లేదు. దక్షిణ భారతదేశంలోని కులాల, తెగల చరిత్రను, సంస్కృతిని, ఆచార వ్యవహారాలను రికార్డు చేసింది కూడా థర్‌స్టన్ వంటి పాశ్చాత్యులే. హైదరాబాద్ ప్రాంతంలో ఇలాంటి చరిత్రను గ్రంథస్తం చేసిన సిరాజుల్‌హసన్ వంటివారు మినహాయింపు మాత్రమే. చిలుకూరి వీరభద్రరావు ఆంధ్రుల సాంఘిక చరిత్రను ప్రత్యేకంగా రాయాలని సంకల్పించారు కాని ఆ లక్ష్యం నెరవేరినట్టు లేదు. రెడ్డి రాజ్యచరిత్రలో మల్లంపల్లి సోమశేఖరశర్మ కొంత క్రోడీకరించారు.

పాల్కురికి సోమనాథుని బసవపురాణం, పండితారాధ్య చరిత్రము, శ్రీనాథుని క్రీడాభిరామము, పల్నాటి వీరచరిత్రము, కొరవి గోపరాజు ద్వాత్రింశత్సాలభంజికలు, కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద, తాళ్లపాక తిరువెంగనాథుని ద్విపద పరమ యోగి విలాసము, సారంగు తమ్మయ్య వైజయంతీ విలాసము, గౌరవ హరిశ్చంద్ర ద్విపద, కదరీపతి శుక సప్తతి, వేమన, చంద్రశేఖర, కుక్కుటేశ్వర, రామలింగేశ్వర, గువ్వలచెన్న శతకాలు, శ్రీనాథుని చాటువులు కొంతమేరకైనా సాంఘికచరిత్రను ప్రతిబింబించాయి.

తెలుగు, ఆంధ్రం అన్న పదాలు అటు భాషకూ, ఇటు జాతికీ వర్తింపజేసి వాడుతున్నాం. కనుక భాష ఆధారంగా జాతి మూలాలను కనిపెట్టాలా, జాతి ఆధారంగా భాషాచరిత్రను బేరీజు వేయాలా అన్న సమస్య ఉండనే ఉంటుంది.

జాతిరీత్యా చూసినా, భాషరీత్యా గమనించినా తెలుగు వారిది సుదీర్ఘమైన చరిత్రే. తెలుగువారి సంస్కృతి విస్తృతి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక సరిహద్దులకు పరిమితం చేయలేం. క్రీ.శ. ఒకటో శతాబ్దంలో ప్రపంచ భూగోళశాస్త్రాన్ని అందించిన టాలెమీ జంబూద్వీప తూర్పు తీరాన్ని అంతటినీ ఆంధ్ర తీరం అన్నాడు. ఈస్టిండీస్‌ను ఆంధ్రదీవులు అన్నాడు. టాలెమీకి వ్యాఖ్యానం రాసిన జె.ఇ.



సిద్ధేంద్రయోగి

గెరినీ కావేరి నుంచి కృష్ణ వరకు ఉన్న ప్రాంతాన్ని కళింగమనీ, మహానది నుంచి బర్మాలోని అరకాన్ నది వరకు ఉన్న ప్రాంతాన్ని ఆంధ్రతీరమని అన్నాడు. ఈశాన్య రాష్ట్రాల్లో తైలంగ్, తెలంగ్ అన్న ఇంటి పేర్లు ఉన్నాయి. మన జానపద కథలన్నీ బ్రహ్మపుత్ర నది దగ్గరే సంగమిస్తాయి. ఈ దృష్టితో చూస్తే కావేరీ నుంచి కృష్ణ వరకు ఉన్న తెలంగాణ, కృష్ణ నుంచి మహానది వరకు ఉన్న కళింగం, మహానది నుంచి బర్మాలోని అరకాన్ వరకు ఉన్న ప్రాంతంలో తెలుగు సంస్కృతి విలసిల్లింది.

రాజకీయ విస్తరణను బట్టి చూస్తే తెలుగునేలను ఏలిన శాతవాహనులు గుజరాత్‌లోని బరూచ్‌లో కూడా రాజ్యమేలారు. అసలు వారి రాజధానే మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలోని పైఠాన్, శాతవాహనుల జాతినామం ఆంధ్ర అన్నమాట నిజమే కాని వారి మాతృభాష తెలుగు కాదు – ప్రాకృతం.

రిడిల్స్ ఆఫ్ త్రీ ఓషన్స్ రాసిన రష్యా పండితుడు అలెగ్జాండర్ కోంద్రతోన్ భూభౌతిక శాస్త్రరీత్యా అత్యంత ప్రాచీన నాగరికతకు అనువైన స్థలం ఏది అని తర్కించాడు. కడకు అది కృష్ణా–తుంగభద్ర సంగమస్థలమైన నడిగడ్డ సీమ (దోఅబ్) అన్నాడు. అదే అది శిలాక్షేత్రం. ఆది శిలాక్షేత్రం ఇప్పటికీ మల్లకల్‌లో వుంది. డార్విన్ సహచరుడైన అల్డస్ హక్స్లీ కూడా అది నాగరికత విలసిల్లింది తుంగభద్ర పరీవాహక ప్రాంతమేనన్నాడు. కాశీ పాండ్యన్ వాదన ప్రకారం తెలుగు సంస్కృతి మూలాలు 20–25 వేల ఏళ్ల నుంచి ఉన్నట్టు లెక్క. ఆంధ్రులకు రకరకాల పట్టణాలు ఉండే పని మెగస్తనీసు చెప్పాడు. ఈ పట్టణాలు ఎక్కడ ఉండేవో సరస భూపాలీయంలో చెప్పారు.

నిస్సందేహంగా భారతదేశంలోని అతి ప్రాచీన జాతులలో ఆంధ్రజాతి ఒకటి. మహాభారత, రామాయణాల్లో, పురాణాల్లో బౌద్ధ జాతక కథలలో ఆంధ్రులకు సంబంధించిన గాథలు అనేకం వున్నాయి. కురుక్షేత్ర కదనరంగంలో ఆంధ్రులు, కాళింగులు కౌరవుల పక్షాన పోరాడారు. ఆంధ్రుల ప్రస్థానం సుదీర్ఘమైనది. కొన్ని శతాబ్దాల పాటు గుంపులు గుంపులుగా ఒక చోటి నుంచి మరో చోటికి వెళుతూనే ఉన్నారు. క్రీ.పూ. 700 నాటికి కూడా కొన్ని ఆంధ్రగణాలు యమునా నదీతీరంలో సాళ్వీదేశంలో ఉండేవి. ఆపస్తంబఋషి గాథ దీనికి నిదర్శనం. ఆపస్తంబుని నిర్యాణానంతరం, ఆయన సూత్రాలను పాటిస్తున్న ఆంధ్ర గణాలు వింధ్యపర్వతాలు దాటి దక్షిణాది వచ్చి మిగతా ఆంధ్ర గణాలలో కలిసిపోయాయి. 'తెనుగు' అంటే దక్షిణదిక్కుకు వెళ్లేవారు అన్న అర్థమూ ఉంది. తెనుగు అంటే తెలుగే కదా! దక్షిణదేశానికి తరలి వచ్చిన ఆంధ్రులలో కొందరు వింధ్య పర్వతాలకు దక్షిణాన, అంటే హైదరాబాద్ రాష్ట్ర ఉత్తర సరిహద్దుల్లో స్థిరపడ్డారు. మరికొందరు తూర్పు కనుమల వెంబడి కిందికి దిగి ఒరిస్సా మీదుగా కళింగదేశం చేరుకున్నారు. సెరవణిజ జాతక కథలో ఆంధ్రులు తెల్‌నది తీరాన అంధకపురం నిర్మించినట్టు ఉంది. తెల్ నది మహానదికి ఉపనది. దీనినే తెలివాహ అంటారు. మహానది ఒరిస్సాలో ఉంది గనక ఒరిస్సా మీదుగా ఆంధ్రులలో ఒక శాఖవారు కిందికి దిగి వచ్చారు. వీరే కాళింగులు, ఆంధ్రులను, కాళింగులను క్రీ.పూ. 200–250 నాటి జాతక కథలలో ఒకే తెగలోని రెండు శాఖలుగా ప్రస్తావించారు.


మహాకవి క్షేత్రయ్య

దేశవ్యాప్తంగా చూస్తే హిందీ, బెంగాలీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడే భాష తెలుగే. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటున్న ప్రాంతంలో ఎనిమిది కోట్లకు పైగా జనాభా ఉంటే అందులో తెలుగు మాట్లాడేవారే ఎక్కువ. కాని కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలలో గణనీయమైన సంఖ్యలో తెలుగువారున్నారు. దేశంలోని మిగతాచోట్ల ఉన్న వారి సంఖ్య కూడా తక్కువ కాదు. ఈ లెక్కన దేశవిదేశాలలోని తెలుగువారిని కలిపితే కనీసం 15 కోట్లమంది దాకా ఉంటారు.

శాతవాహనులు, శకులు, ఇక్ష్వాకులు, తూర్పు చాళుక్యులు, విజయనగర రాజులు, కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీలు ఆంధ్ర ప్రాంతాన్ని ఏలారు. వీరిలో ఒక నిర్దిష్ట భౌగోళిక సరిహద్దులో నివసిస్తున్న తెలుగు వారినందరినీ ఏకమొత్తంగా పరిపాలించింది కాకతీయులు మాత్రమే. ఆ తర్వాత 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించేదాకా తెలుగువారందరూ ఎన్నడూ ఒకే రాజకీయ చట్రం కింద లేరు.

రాష్ట్రాల పునర్విభజన సమయంలో తెలుగువారు కొన్ని ప్రాంతాలను కోల్పోవాల్సి వచ్చింది. 1936లో ఒరిస్సా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పుడు తెలుగు మాట్లాడే పర్లాకిమిడి, బరంపురం, జయపురం, గుణుపురం మొదలైన ప్రాంతాలను ఒరిస్సాకే వదిలేశారు. దీనికి నిరసనగా ఒరిస్సా రాష్ట్రం అవతరించిన రోజే గిడుగు రామమూర్తి పంతులు శాశ్వతంగా పర్లాకిమిడి వదిలి రాజమండ్రి వచ్చేశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం అవతరించినప్పుడు కొన్ని తెలుగు ప్రాంతాలు తమిళనాడులో మిగిలిపోయాయి. ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో మూడు జిల్లాలు కర్ణాటకకు, మరో మూడు జిల్లాలు మహారాష్ట్రకు దక్కాయి.

ఒకప్పుడు మహానది, నర్మదా నదీ తీరాల నుంచి కావేరి నది దాకా విస్తరించి ఉన్న తెలుగునేల ఇప్పుడు భౌగోళికంగా చాలా కుంచించుకుపోయింది.

సరిహద్దులు కుంచించుకుపోయినా తెలుగుతేజం ఏమాత్రం తగ్గలేదు. తెలుగు సంస్కృతి బౌద్ధ, జైన, వీరశైవ, వైష్ణవ, వైదిక, మొగలాయీ, ఫ్రెంచి, ఆంగ్లేయ సంస్కృతుల ప్రభావానికి లోనైనా తన విశిష్టతను మాత్రం కోల్పోలేదు. ఈ ప్రభావాలన్నీ తెలుగు సంస్కృతిని సుసంపన్నం చేయడానికే ఉపకరించాయి. తెలుగువారు పరుల నీడను సోకనివ్వని తత్వం ఉన్నవారు కారు. ఇతర సంస్కృతుల్లో, జీవన విధానాల్లో ఉన్న మంచిని తమ సంస్కృతిలో అంతర్భాగం చేయడంతోపాటు తమ సంస్కృతీ సౌరభాలను తమతో సంపర్కం ఏర్పరుచుకున్న వారికి ఉదారంగా అందజేసి తమ ప్రాభవాన్ని ప్రదర్శించారు. ఆ రకంగా అనేక సంస్కృతులకు వన్నెలు దిద్దారు. శాతవాహనుల కాలంలోనే పాలకుల చిత్రాలను ముద్రించిన నాణాలను తయారుచేసేవారు. ఈ పద్ధతిని తర్వాత ఇతర రాజ్యాలు అలవరచుకున్నాయి.


బౌద్ధ, జైన మతాల సంస్కృతి తెలుగువారి బౌద్ధిక సంస్కృతితో పాటు భౌతిక సంస్కృతిని సుసంపన్నం చేశాయి.

హనుమకొండలోని పద్మాక్షమ్మ దేవాలయం ఇప్పుడు శక్తి ఆలయం కావచ్చు కాని ఒకప్పుడు అది జైనక్షేత్రం. కాకతీయులు వీరశైవాన్ని అనుసరించిన సమయంలో పద్మాక్షి ఆలయం రూపుమార్చుకుంది. పాలకులు అనుసరించే మతాన్ని బట్టి దేవాలయంలో ఉన్న దేవుడి మతం కూడా మారిపోవడం ఆశ్చర్యకరం కావచ్చు కాని ఆ మార్పు వాస్తవం. సుప్రసిద్ధమైన తిరుపతి వెంకటేశ్వరుని విగ్రహం మొదల వీరభద్ర విగ్రహమేనని, దానిని వైష్ణవ విగ్రహంగా మార్చారని కాకతీయుల కాలానికి చెందిన శ్రీపతి పండితులు శ్రీకరభాష్యంలో చెప్పారు. ఈ అంశాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్రలో తెలియజేశారు. జైన, శైవ, వైష్ణవ ద్వేషాలే కాకతీయాంధ్ర రాజ్యాల పతనానికి కారణమయ్యాయని కూడా ప్రతాపరెడ్డి పేర్కొన్నారు.

కాకతీయుల కాలంలో జైన, శైవ, వైష్ణవ మతాలు పరస్పర ప్రాబల్యం కోసం పోరాడినా ఆ మూడు మతాలలోనూ కులభేద నిర్మూలన పురోగామి లక్షణం కలిగిన సామాన్య ధర్మంగా వుండేది. (సశేషం)

**మిగతాది వచ్చే సంచికలో**

# శుభం పూరీపురాధీశ్వరా! జగన్నాథ పరమేశ్వర వైభవం



పూరీ జగన్నాథం స్వామి వారి దేవాలయం (ఒడిశా)

గోల్డెన్ ట్రైయాంగిల్ (Golden Triangle)గా పిలువబడే పూరీక్షేత్రం ఓ మహాద్భుతం. కోణార్క్, భువనేశ్వర్, పూరీ ఈ మూడింటిని "పుత్తడి ముక్కోణం" అంటారు. ఈ క్షేత్రం ఆధ్యాత్మికతకి ప్రతీకగా చెప్పుకుంటారు. ఎక్కడా ఏ దేవాలయంలోను, ఏ క్షేత్రంలోనూ చూడని అద్భుతాలు మనం ఇక్కడ చూడవచ్చు. వేదభూమిగా వినుతికెక్కిన మన భారతావనిలో ఈ దేవాలయాలు సాంస్కృతిక ప్రతీకలు.

ఒడిషా (ఒరిస్సా)లోని జగన్నాథ ఆలయాన్ని శ్రీక్షేత్రం, శంఖుక్షేత్రం, పురుషోత్తమ క్షేత్రం అని కూడా పిలుస్తారు. మనం అడుగుపెట్టగానే సింహద్వారానికి ఇరువైపులా రెండు రాతి సింహాలు స్వాగతం పలుకుతాయి. వాటి ముందు ఏకశిలతో చెక్కిన అరుణ స్తంభం కన్పిస్తుంది. మొదట్లో ఈ స్తంభం కోణార్క్‌లోని సూర్య దేవాలయంలో ఉండేదని, ఖుర్ధాదేశపురాజు దీన్ని ఈ ఆలయానికి తరలించారని చెప్తారు. ముఖద్వారానికి కుడి ప్రక్కన ఉన్న జగన్నాధ చిత్రపటాన్ని "పతితపావన" అంటారట. పూర్వ కాలంలో అస్పృశ్యులకు ఆలయప్రవేశం లేదని, వారు ఈ పతిత పావనని దర్శించుకొనేందుకు ఇలాంటి ఏర్పాటు ఉందని చెప్తారు.

ఈ ఆలయాన్ని అనంతవర్మ చోడ గంగదేవ కళింగశైలిలో నిర్మించాడని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయం 37,000 చదరపు మీటర్ల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన గొప్ప వాస్తు కట్టడం. పాంచరాత్రాగమ విధానంలో కట్టబడి ఉన్న ఆలయం ఎత్తు 214 అడుగుల 8 అంగుళాలు.

ఈ దేవాలయంలో ఇంకో అద్భుతం. ప్రసాదంగా పెట్టే అన్నాన్ని 'మహాప్రసాదం' అంటారు. విష్ణుమూర్తి స్నానపానాదులు సంధ్యాదులు రామేశ్వరంలో ఆచరించి, ఆల్పాహారం బదరీనాథ్‌లో భుజించి, మధ్యాహ్న భోజనం పూరీలో చేస్తారని రాత్రి ద్వారకలో విశ్రాంతి తీసుకుంటాడట. ఈ ఆలయంలో ప్రసాదం తినటం గొప్ప వరంగా భావిస్తారు. భక్తులు స్వయంగా లక్ష్మీదేవి పర్యవేక్షిస్తుందని, ఏమైనా లోటుపాట్లు జరిగితే ఆ వంటకాల మొత్తాన్ని పాతేసి తిరిగి వండుతారు. రోజూ 56 కరాల వంటకాలు కట్టెలపొయ్యిల మీద వండుతారు. మట్టి కుండలతో, ఏరోజు కారోజు క్రొత్త కుండలు కుంబారు గ్రామస్థులు చేసి ఇస్తారు. రోజూ


10 వేల మంది మహాప్రసాదాన్ని స్వీకరిస్తారు. పండుగ దినాల్లో 25 వేల మందికి అందిస్తారీ మహాప్రసాదం. వెయ్యిమంది వంట చేసేందుకు ఉంటారు. లక్షమందికి సరిపడ సరుకులు వంటశాలలో ఉంటాయి. 780 పైనే మట్టిపొయ్యిలున్నాయి. ఒక్కో పొయ్యి మీద ఒకేసారి తొమ్మిది కుండలు పెట్టి వండవచ్చు. సకల సదుపాయాలు ఉండేలాగా ఓ రాజకోటలా ఈ ఆలయం నిర్మించబడింది. అంతకుముందు ఈ దేవాలయాన్ని ఇంద్రద్యుమ్న మహారాజు కట్టించాడని, ఆయనకు విష్ణుమూర్తి కలలో కన్పించి చాంకీ నది తీరాన ఓ కొయ్య కొట్టుకు వస్తుందని దాన్ని విగ్రహాలుగా మలచమనీ ఆజ్ఞాపించాడట. కాని ఆ కొయ్యను విగ్రహాలుగా మలచటానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో దేవశిల్పి విశ్వకర్మ మారువేషంలో వచ్చాడని చెప్తారు. అయితే ఆ శిల్పి ఓ షరతు పెట్టాడట. తను విగ్రహాలు చెక్కే సమయంలో ఎవరూ రాకూడదని, 15వ రోజున ఉత్సుకత ఆపుకోలేక రాజు మూసిన తలుపులు తెరిపించాడని, దాంతో అసంపూర్తిగా విగ్రహాలు వదిలేసి వెళ్ళిపోయాడని, అలాగే ప్రతిష్టించారని స్థలపురాణం.

పెద్ద పెద్ద మండపాలతో, గోపురాలతో 120 గుళ్ళు సుమారుగా ఆలయ ప్రాంగణంలో ఉన్నాయి. ప్రధాన ఆలయంతోపాటు జగమోహన, భోగ నాట్య మండపాలు ప్రత్యేకంగా చూడవలసి ఉంది. చిట్టచివరలో 65 మీటర్ల ఎత్తైన రాతి కట్టడంపై గుండ్రని ఆకారంలో నిర్మించిన ప్రధాన ఆలయ శిఖరం మెరుస్తూ కన్పిస్తుంది. మనల్ని దీవిస్తున్నట్లన్పిస్తుంది. 22 మెట్లు ఎక్కి వెళ్ళే ఈ మార్గాన్ని "బైసిసహబా" అంటారట. భోగమండపం పెద్ద విశాలమైన హాలు, ఇందులో స్వామికి కానుకలో, ధూపదీపనైవేద్యాంలే సమర్పిస్తారు. పదహారు స్తంభాలతో, అద్భుతంగా చెక్కిన రాతి విగ్రహాలతో గోడలతో గోళాకారంగా ఉన్న పైకప్పుతో ఆకర్షణీయంగా ఉంటుంది.

ప్రక్కన నాట్యమండపం ఉంది. సంగీత, నాట్యాల కోసమిది ప్రత్యేకం. 1910 దేవదాసీలు నృత్యం చేసేవారని చెప్తారు. 20 అడుగుల ఎత్తున దుర్భేధ్యమైన మేఘనాథ ప్రాకారం ఉంది.

నిజంగా దేవాలయం దర్శనానంతరం సముద్ర తీర సంచారం ఎంతో ఆహ్లాదాన్ని కల్గిస్తాయి. ఆ దేవదేవుడు పూరీ పురాధీశ్వరుని కృప మనకు అందుతుంది. పూరీ దర్శనం పాపహరణం. ప్రతి ఒక్కరు చూడాల్సిన పుణ్యక్షేత్రం పూరీ. అత్యంత సుందరమైన సముద్ర తీరాల్లో పూరీ ఒకటి. సూర్యోదయాలు సూర్యస్తమయాలు ఆ ఇసుక రేణువులకు వింత అందాన్ని మన హృదయాలకు వింత అనుభూతుల్ని అందిస్తాయి.

ఈ ప్రహరీకి 4 వైపుల ద్వారాలున్నాయి. తూర్పు ద్వారాన్ని సింహద్వారమని పడమర ద్వారాన్ని గజద్వారమని, ఉత్తరద్వారాన్ని వ్యాఘ్రద్వారమని, దక్షిణ ద్వారాన్ని అశ్వద్వారమని అంటారు. ప్రధాన ఆలయంలో గర్భగుడిలో రత్నసింహాసనంపై కొలువుదీరిన జగన్నాథుడు (భద్రుడు) బలరాముడు (బలభద్రుడు) సుభద్రాదేవీల దర్శనం పాపనాశనం. పారవశ్యంతో కళ్ళు అరమోడులవుతాయి. ఆలయప్రాంగణం అంతా శిల్పసౌందర్యమయం, రథయాత్ర రోజు తప్ప మిగతారోజుల్లో హిందువులకు మాత్రమే ప్రవేశార్హత ఉంది. ఇది నావికులకు దిక్సూచిగా ఉండేదని బ్రిటిస్ వారి కాలంలో దీన్ని వైట్ పగోడా అనేవారు.



**అట్లాంటా శివవిష్ణు దేవాలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్య పూజా విధానాలతో పూజలు చేసి శ్రీ స్వామివారి దయకు పాత్రులు, మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భట్టార్‌గారు**

# మన భారతదేశానికే గర్వకారణమైన గాన గంధర్వుడు పద్మభూషణ్ డా॥ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారు



పద్మభూషణ్ డా॥ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారు

తెలుగు చలనచిత్ర చరిత్ర నుండి ఒక హీరో పేరు తీసేస్తే ఒక అధ్యాయం తొలగిపోతుంది. కానీ యస్.పి. బాలసుబ్రహ్మణ్యం పేరు తీసేస్తే అది తన ఆత్మనే కోల్పోతుంది. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు చలన చిత్ర రంగానికి, శ్రేష్ఠతను చేకూర్చిన వ్యక్తి బాలు అంటే అతిశయోక్తి కాదు. 70వ దశకాన్ని లయబద్ధం చేసి 1980, 90 దశకాల్ని మధుమాధురీమయం చేసిన ఈయన స్వరం ఈ రోజు సైతం తొలకరి జల్లంత స్వచ్ఛంగా మృదువుగా వినిపించి మైమరపిస్తూంటే ముచ్చట పడని సంగీతాభిమాని ఎవరు? తెలుగు సినీ సంగీత సాధనలో దైవత్వాన్ని పొందిన లేదా అటువంటి భావనకు దగ్గరగా తీసుకెళ్ళగల్గిన సత్తా వున్న గాత్రమేదైనా వుంది అంటే అది నిస్సందేహంగా బాలసుబ్రహ్మణ్యందే. ఎల్లలు దాటి దేశదేశాల్లో శ్రోతలను తన గాత్రంతో ప్రభావితం చేసిన ఆయన స్వరం తెలుగు సినీ సంగీతం నుండి విడదీయలేనిది. ఆ మహానుభావుడికి నాటా సంస్థ జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఆయన జీవనసాఫల్య చరిత్ర ఆయన మాటల్లోనే...

## ఏ దివిలో విరిసన పారిజాతమో...

వారి పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. 4 జూన్ 1946న నెల్లూరులో జన్మించారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. వారి తండ్రిగారు శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు. హరికథలు చెబుతూ వచ్చే కానుకలతో, సంభాషణలతో వారి కుటుంబాన్ని పోషించేవారు. ఆయనకు వారిని ఇంజినీర్‌ను చేయాలని వుండేది. వారి కోసం, వారి చదువుకోసం నిరంతరం శ్రమించే వారు. వారి తండ్రిగారే సంగీతంలో వారే తొలి గురువు. వారి నాన్న గారి వల్ల సంగీతం వచ్చినా నాలో పాడటం పట్ల పిపాస పెంచింది వారి సోదరుడు కీ.శే. లింగమూర్తిగారు.

ఓసారి ఆలిండియా రేడియో వారు నిర్వహించిన దేశవ్యాప్త లలితసంగీత పోటీలకు విజయవాడ వెళ్లారు. అంతవరకు స్కూళ్లోను, ఫ్రెండ్స్ దగ్గర కేవలం సినిమా పాటలే పాడి తృప్తిపడే వారు, రేడియోలో కాంపిటిషన్ కోసం స్వంతంగా పాట వ్రాసుకుని ట్యూన్ చేసుకుని వెళ్లి పాడారు. రెండో బహుమతి వచ్చింది. ఢిల్లీలో బహుమతులిస్తారు. వెళ్లాల్సింది. అయితే అదే సమయంలో భారత్–చైనా యుద్ధం సంభవించి ఎమర్జెన్సీ విధించడంతో స్టేషన్ డైరెక్టరే ఆ అవార్డు ఇచ్చేశారు.

1962–64 మధ్య ప్రాంతాల్లో గూడూరులో కాళిదాసు కళానికేతన్ అన్న సంస్థ (యిప్పటికీ వున్నదా సంస్థ) నిర్వహించే లలిత, జానపద, వాద్య సంగీత కార్యక్రమాలు పోటీల్లో  వారు ప్రతి యేడూ పాల్గొనేవారు. ప్రతిసారి బహుమతి వచ్చేది. ఓ సంవత్సరం ఈ పోటీలకు ఎస్. జానకిగారూ ముఖ్య అతిథిగా వచ్చారు. ద్వితీయ బహుమతి పొందిన వారి పాటను ప్రథమ బహుమతి పొందిన మరొక గాయకుడి పాటను, ఇద్దరివీ విని ఆవిడ చాలా నిర్మొహమాటంగా మైకు తీసుకుని వేదికపైనే, 'నేను అవతలి వ్యక్తి కించపరచటం లేదు గానీ, నా దృష్టిలో న్యాయంగా ఇస్తే ఫస్ట్‌ప్రైజ్ ఈ అబ్బాయికే యివ్వాలి. ఆ అబ్బాయికి సెకండ్ ప్రైజ్ యివ్వాలి. ఇలా ఇప్పటిప్పుడే పైకి వస్తున్న కళాకారుల్ని ఏ దృష్టితోనైనా మొగ్గలోనే త్రుంచివేయడానికి ప్రయత్నిస్తే వాళ్ల భవిష్యత్తు చాలా అంధకారమవుతుంది', అని ఆవేశంతో అన్నారు. ఆమె అలా వేదికపై మాట్లాడటం వారిలో ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తించింది.

1964లోనే 'మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు' వారు నిర్వహించిన పాటల పోటీలో పాల్గొన్నారు. ఆ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఘంటసాల, పెండ్యాల, సుసర్ల దక్షిణమూర్తిగార్లు వ్యవహరించారు. ఆ పోటీలో మొట్టమొదట పాడింది వీరే. ఆ తర్వాత ఇంకా సుమారు వందమందికి పైగా పాడవలసినవాళ్లు ఉన్నారు. ఫలితాలు మూడోరోజుకుగానీ తెలీవు. ఇంతలో ప్రేక్షకుల్లోంచి ఒక పొట్టి వ్యక్తి నా దగ్గరకొచ్చి, 'బాగా పాడావు. నువ్వు పాడే పద్ధతి నాకు నచ్చింది. సినిమాల్లో పాడిస్తాను, పాడతావా?' అని అడిగారు. నాకేం చెప్పాలో తెలీలేదు. 'మీరెవరు సార్?' అని అడిగారు. 'నా పేరు కోదండపాణి', అన్నారు. అదే వారికి ఆ మహనీయునితో తొలి పరిచయం. ఆ పరిచయమే నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది. వారిలో నిరాశా నిస్పృహలతో కొడిగట్టిపోయిన సంగీత దీపానికి కొంచెం చమురు దొరికినట్టయ్యింది.

సరే, కోదండపాణిగారి దగ్గరికెళ్లారు. ఆయన వారిని ప్రముఖ హాస్యనటుడు పద్మనాభంగారి ఆఫీసుకు తీసుకెళ్లారు. పద్మనాభం గాను వారిని పాడమన్నారు. అంతకుముందు కాంపిటీషన్‌లో పాడిన పాట, మేరే మెహబూబ్ చిత్రంలోని టైటిల్ సాంగ్, మహమ్మద్ రఫీగారి జానేవాలో జరా ముడ్‌కే దేఖో... (దోస్తీ), పిబరే రామరసం... అనే నాలుగు పాటలు వినిపించారు. ఆయన ఎంతో మెచ్చుకుని, 'మంచి టాలెంట్ వున్న కుర్రాడు, మన మర్యాద రామన్నలో ఈ కుర్రాడికి తప్పకుండా అవకాశం ఇద్దాం,' అన్నారు. ఇక తరువాత కథంతా మనందరికీ తెలిసిందే కదా!

వారి జీవితంలో మరో ముఖ్యఘట్టం వారు డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎదగడం. దానికి కారణం చక్రవర్తి. కమలహాసన్‌గారికి వారి వాయిస్ బాగా సూటవుతుంది. నాకు మిమిక్రీలో కూడా ప్రవేశం వుండడంతో ఈజీగా డబ్బింగ్ చేయగల్గుతున్నారు. కమలహాసన్‌గారు డబుల్ రోల్ చేసిన ఇంద్రుడు చంద్రుడు చిత్రంలో ఒక తమాషా పాట వుంది. నచ్చిన ఫుడ్డూ వెచ్చని బెడ్డు సిద్ధం రా ఫ్రెండు... అన్న పాట ఆ పాత్రకు తగ్గట్టు బొంగురు గొంతుతో పాడారు.

గాయకుడు కావడమే గొప్ప, ఇక సంగీత దర్శకుడు కావాలని వారెప్పుడూ అనుకోలేదు. అసలు ఊహించలేదు కూడా, సినిమాల్లోకి రాకముందు ఏదో ఏవితోస్తే వాటిని కంపోజ్ చేసుకునేవారు. సినిమాల విషయానికొస్తే వీరు మొదట సంగీత దర్శకత్వం వహించింది యువకుల్లారా లేవండి అనే చిత్రానికి. అయితే ఒక పాట రికార్డింగ్ తర్వాత ఆ చిత్రం ఆగిపోయింది. అంతమాత్రం చేత అవకాశాలు రాకుండా ఆగిపోలేదు. దాసరి నారాయణరావుగారు కన్య–కుమారి చిత్రానికి సంగీత దర్శకత్వం చేసే అవకాశమిచ్చారు. అప్పటినుంచి తెలుగు, తమిళం, కన్నడం కలిపి సుమారు 60 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి ఉంటారు.

ఇక చెప్పుకోవాల్సిన విషయం వారి నటజీవితం. నటనంటే వారు మొదటి నుంచి ఉత్సాహం వుండేదని ఇదివరకే చెప్పారు, ఆ ఉత్సాహంతోనే మొట్టమొదట వారి వేషంలోనే అంటే మహమ్మద్ బీన్ తుగ్లక్ (1972) చిత్రంలో కన్పించి హేపీ బర్త్‌డే టు యు ... అనే పాట పాడారు. ఆ తర్వాత పక్కింటి అమ్మాయి, మల్లెపందిరి, ప్రేమ, ఆరోప్రాణం, ప్రేమికుడు, అస్త్రం–ఇలా సుమారు యాభై చిత్రాల్లో నటించారు.

ఆరుసార్లు ఉత్తమ గాయకుడుగా జాతీయ అవార్డులు అందుకున్నారు. ఇంకా చాలాసార్లు ఆంధ్రరాష్ట్ర ఉత్తమ గాయకునిగా, నాలుగుసార్లు తమిళరాష్ట్ర పురస్కారాలు, కలైమామణి, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంవారి గౌరవ డాక్టరేట్, మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుండి లతా మంగేష్కర్ అవార్డు అందుకున్నారు.

వారి కెరీర్‌లో మరో బెస్ట్ పార్ట్ 'పాడుతా తీయగా', 'పాడాలని వుంది', 'ఎందరో మహానుభావులు' కార్యక్రమాల నిర్వహణ వల్ల వారి వ్యక్తిత్వం ఎంతో పెరిగింది. టాలెంటు వున్న సింగర్స్ చాలామంది వస్తున్నారు. అలా రావాలి కూడా. ఇంకా బాగా వాళ్ల ప్రతిభ వెలికి తీయాలి. ఇంకో విషయం... ఆ పాట పదికాలాలు నిలబడాలంటే సాధన చేయాలి. అనుకరణ మాని అనుసరించడం అలవరుచుకోవాలి. దానివల్ల కళకూ రాణింపు, వారికీ గుర్తింపు. పాటలంటే వారికి పంచప్రాణాలు, పాటే వీరి జీవం, జీవితం అన్నీను. ఇది శ్రీ బాలసుబ్రహ్మణ్యం స్వయంగా వ్రాసిన వ్యాసం నుండి సేకరించబడింది.

**శ్రీపాద వెంకట సుబ్బారావు** ప్రధాన సంపాదకులు



**కవిత్వం ఒక వరం అది అందరికి సాధ్యం కాదు. అటువంటిది శ్రీ పాలడుగు శ్రీ చరణ్‌గారు (కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.) వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన వారికి కవిత్వమంటే ప్రాణం. అందులోను సంస్కృతంలో అనర్గళంగా మాట్లాడగలరు, రాయగలరు. వసుధా కవీశ్వరులు. అందులోను సంస్కృతంలో ఆశువుగా పద్యం రచించడం, చెప్పడంలో వీరు గొప్ప సమర్థులు. ఛందః పద్మములు అనే పుస్తకాన్ని రచించి, ప్రచురించి ఎందరికో జ్ఞాన బోధనను కలిగిస్తున్న మహనీయులు, సహృదయులు, కవులను, కళాకారులను సత్కరించడమే కాకుండా యథోచితంగా ఆర్థిక సహాయం (గుప్తదానం) చేయడంలో వీరికివీరే సాటి. మా అమెరికాలో భారతీయులు పత్రికకు నిత్యప్రోత్సాహకులు, గొప్ప దైవభక్తులు, మా పత్రిక ద్వారా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.**

# శ్రీవేంకటాచల నాయకా!




1. ఉల్లమున నీ ఊసునెత్తక, పల్లవించునె? బత్తి మొలకలు,
   తల్లడిలు నా తపన దీర్పర వేంకటాచల నాయకా!
2. మాట నీపై మనజాలర, పాటనీపై బాయజాలర
   చాట నీ శుభ చరిత జగముల! వేంకటాచల నాయకా!
3. కొందరికి కులదైవ మీవే, కొందరికి ఇలవేల్పు వీవే
   అందరికి హృన్నాథుడీవే! వేంకటాచల నాయకా!
4. ఇందిరా హృదిమందిరా! గోవింద! బృందావనానందా
   నందనందన! భక్త చందన! వేంకటాచల నాయకా!
5. నీడవై నా తోడువై నా వాడవై నన్నంటి యుండగ,
   వేడనేలను ఇతర వేల్పుల! వేంకటాచల నాయకా!
6. వారు వీరను భావముల చేజారి కరగెను కాలసంపద
   వేరె వేల్పుల వేడ! కావర! వేంకటాచల నాయకా!
7. పదవులందగ ప్రాకులాడుచు, విధముచెడి నే వేడ నరులను
   పదవి యను ఘన భక్తి చాలును! వేంకటాచల నాయకా!
8. నీవు లేకయు నేను లేను, నేను లేకయు నీవు కలవిల
   నీవు నిత్యము నేననిత్యము వేంకటాచల నాయకా!
9. సాటికానని సర్వరక్షా! మాట తప్పని మాన్యచరితా!
   బాట తెలిసెడి భవ్య పురుషా! వేంకటాచాల నాయకా!
10. బ్రదికి తరువది తొమ్మిదేండ్లిల బడసి నీ కృప ప్రసాదము నా
    బ్రదుకు నీదే! భాగ్యమీవే! వేంకటాచల నాయకా!

**– రేకపల్లి శ్రీనివాసమూర్తి**



**కీ॥శే॥ నటసామ్రాట్ పద్మభూషణ్ డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారితో**
**డా॥ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డిగారు, డల్లాస్, యు.ఎస్.ఏ. ప్రముఖ కార్డియాలజిస్ట్, గొప్ప కవులు,**
**సంఘ సేవకులు, సహృదయులు మా అమెరికాలో భారతీయులు పత్రికకు నిత్య ప్రోత్సాహకులు**

# "ప్రపంచ చరిత్రలో జయపురం (ఒడిశ్శా)"



మహారాజా విక్రమ్‌దేవ్‌వర్మ (జయపురం, ఒడిశ్శా)

**1. ప్రపంచ చరిత్రలో జయపురం**


ఈ గడ్డపైన పుట్టిన కొందరు ప్రపంచ చరిత్రలో ప్రముఖులుగా నిలిచిపోయి వున్నారు... విశాఖపట్నం పుట్టకముందు జయపురం పుట్టింది. జయపురంకి చాలా చరిత్ర వుంది. ఇక్కడ మహారాజు శ్రీ విక్రందేవ్ వర్మ... విశాఖపట్నం సముద్ర తీరాన వేసవి విడిది నిర్మించుకున్నారు. దాని పేరు హవామహల్. తెలుగులో గాలిభవనం అని అర్థం. ఈస్టిండియా కంపెనీ వాళ్ళు పరిపాలన సమయంలో విశాఖపట్నంలో ఓడరేవు నిర్మాణం. ప్రముఖ ఆసుపత్రి కె.జి.హెచ్. మరియు ఆంధ్రా యూనివర్సిటీ నిర్మాణానికి రాజుగారి స్థలం మరియు కొంత పైకం ఇచ్చినట్టు చరిత్ర చెప్తుంది. ఇప్పటికి ఆ పరిసర ప్రాంతంకి రాణిపేట అని పిలుస్తుంటారు. ఏ.యు.లో విక్రందేవ్ వర్మ గారి విగ్రహం ఉంటుంది. యూనివర్సిటీ నిర్మాణానికి మహారాజుగారు కారకులు అని చరిత్రలో ఉంది.

**2. 149వ పుట్టినరోజు వార్షికోత్సవంలో, మహారాజా విక్రమ్‌దేవ్‌వర్మకు శ్రద్ధాంజలి**

మహారాజ విక్రందేవ్‌వర్మ, ఒక పండితుడు, ఒక కవి, ఒక దేశభక్తుడు, ఒక నాటక రచయిత, బహు డైమెన్షనల్ వ్యక్తిత్వానికి నాయకుడు. అతను సాహిత్యంలో తన విలక్షణ కృషికి సాహిత్య ఉపమానం సాహిత్య సామ్రాట్టో పాటు తెలుగు, ఒడియ మరియు సంస్కృతుల్లో నైపుణ్యం కలిగిన రచయిత.

ఆంధ్రాలో ముఖలింగం నుండి 3 కిలోమీటర్ల దూరంలో వున్న వంశధారా నదికి కుడి వైపున శ్రీకాకుళం తాలూకాలోని పార్వతాపట్టలో 28 జూన్ 1869న జన్మించారు. అతను రేఖాదేవి మరియు తండ్రి కృష్ణచంద్రదేవ్ యొక్క కుమారుడు. పదిహేనేళ్ళ వయస్సులో అతను తొమ్మిది సంవత్సరాల వయస్సులో తన తల్లిని కోల్పోయాడు. మడుగుల రాజా కుటుంబానికి కేవలం ఎనిమిది సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు ఆయనను స్వీకరించాడు. అప్పటి నుండి "మడుగుల రాజు" అని పిలవబడ్డారు. అతని దత్తతు 1881లో కోర్టు న్యాయస్థానంలో సవాలు చేయబడింది. అతని దత్తత యొక్క చెల్లింపు అతనిని తిరిగి తన తండ్రికి తిరిగి బలవంతం చేసింది. 1908 ఎ.డి. సమయంలో పాట్నాకు చెందిన చౌహాన్ కుటుంబానికి ప్రిన్స్ ఉన్న నవరంగాపూర్ యొక్క రాణి సులోచనా కుమార్తెని వివాహం చేసుకున్నాడు.

అతను 1886లో ఆంధ్రలో విశాఖపట్టణం వద్ద 'ఒడియా సమాజ్' (ఉత్కల్ సమాజ్) యొక్క స్థాపకుడు. అతను ఒడియ సమాజాన్ని ఏర్పాటు చేశాడు మరియు మొదటి ఒడియా నాటకం 'సంగీత్ శ్రీ రాధా మదాబ్' చేశాడు. అతను "జగన్న మిత్రా హాల్" పేరుతో ఒక శాశ్వత నాటకం పాండల్ను స్థాపించాడు మరియు పాండల్ను సిద్ధం చేయడానికి పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చాడు. విక్రమ్‌దేశ్ వర్మ ప్రతిష్టాత్మక "ఉత్కల్ సమిలని" జీవిత సభ్యురాలు. 1914లో పర్లాకిమిడిలో అధ్యక్షుడిగా ఉత్కల్ సమిలిని పదవ సెషన్స్ అధ్యక్షత వహించారు.




శ్రీపాద వేంకటసుబ్బారావుగారితో
రచయిత సింహాద్రి శ్రీనివాస్‌గారు, జయపురం

1914లో ప్రభుత్వం, మద్రాసు అతనిని అతని విశ్వసనీయత, రాజకీయ రంగంలో అనుభవం, కళ, అభ్యాసం మరియు సంస్కృతి యొక్క పోషకుడిగా అతనికి వైజాగపట్నంలో ఒక మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాసును నియమించారు. అతను ఐదు సంవత్సరాలు పని చేశాడు. జైపూర్ రాజ్ కుటుంబం రామచంద్రదేవ్-4 (క్రీ.శ. 1920-1931) రాజు మరణించిన తరువాత, రాజవంశం యొక్క ఆఖరి మనుగడలో ఉన్న సభ్యుడు కృష్ణదేవ్ కుమారుడైన విక్రమ్‌దేవ్, జైపూర్ సింహాసనం. 1932లో, భారత ప్రభుత్వం, సర్ ఓనోల్ అధ్యక్షునిగా ఉన్న సరిహద్దు కమిషన్ని నియమించింది. వివిధ ఒడియా మాట్లాడే మార్గాల సమ్మేళనం గురించి ప్రశ్నించడానికి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్టర్ (విశాఖపట్నం)కు సంవత్సరానికి అతను లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చాడు. ఆంధ్ర మరియు ఒడిషాలో వివిధ సంస్థలను ఏర్పాటు చేయడానికి నగదు మరియు రకమైన రెండింటిలో అతని విరాళాన్ని గౌరవించదగినది. అతను వాల్టైర్ (ఆంధ్ర) వద్ద జేయ్పోర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వ్యవస్థాపకుడు తండ్రి మరియు మహిళల డిస్పెన్సరీ, థియేటర్ హాల్ (జగన్న మిత్రా హాల్) మరియు విశాఖపట్నంలోని ఒక పారిశ్రామిక మ్యూజియం అందించారు.

అతను ఎస్.సి.బి. కోసం ఒక లక్ష ముప్పై వేల డాలర్లను విరాళంగా ఇచ్చాడు. కటక్ వద్ద మెడికల్ కాలేజీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ కోసం పదివేల రూపాయలు ఉత్కల్ యూనివర్సిటీకి. శ్రీ విక్రమ్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ జేయ్పోరే 1946లో మహారాజా విక్రందేవ్‌వర్మ చేత స్థాపించబడింది. ఈ పాఠశాల ఇప్పుడు ప్రభుత్వంచే నిర్వహించబడుతుంది. ఒడిశాలో, తరువాతి సంవత్సరం అతను జేయ్పోర్ కళాశాలను 49.07ని 49.07తో మొదలుపెట్టాడు. తరువాత దాని పేరు విక్రందేవ్ కళాశాల జైపూర్‌గా మార్చబడింది. విక్రందేవ్‌వర్మ రెండు దశాబ్దాలుగా మాత్రమే జేయ్పోర్ను పరిపాలించారు. 1935లో అతను తన ఏకైక కుమార్తె రామకృష్ణదేవ్‌కు రెండవ సంతానం వారసుడిగా మరియు జేయ్పోర్ సింహాసనాన్ని అధిపతిగా నియమించాడు. మహారాజ విక్రమ్‌దేవ్‌వర్మ 1951 ఏప్రిల్ 14న 82 ఏళ్ల వయస్సులో మరణించాడు మరియు తన దత్త పుత్రుడు రామకృష్ణదేవ్ చిన్న వయస్సులో ఉండటంతో ఎస్టేట్ న్యాయస్థానాల నిర్వహణలో ఉంచబడింది. 1952లో ఎస్టేట్ నిర్మూలన చట్టం ఆమోదించబడింది మరియు ఎస్టేట జేయ్పోర్ను ఒడిష ప్రభుత్వం తీసుకుంది.

**(మిగతాది వచ్చే సంచికలో)**



సాయిదత్త పీఠం, న్యూజెర్సీ, శ్రీ సాయిబాబా దేవాలయంలో శ్రీ రఘుశంకర మంచిగారితో పాటు శ్రీ సాయిబాబా ఆలయ అర్చకులు

# 108 దేవాలయాలలో భక్తిసంగీత కార్యక్రమం నిర్వహించిన సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్స్ ఆర్ట్స్ హైదరాబాద్



రచన, గాయనీ గాయకులు
శ్రీ కె. వెంకటేశ్వర్‌రావుగారు
శ్రీమతి హైమావతిగారు

2018, ఫిబ్రవరి 19, 20, 21 తేదీలలో డెంకన్ హాల్‌నందు (ఒరిస్సా) సాయిబాబా దేవాలయంలో 3 రోజులపాటు భక్తి సంగీత కార్యక్రమములు మరియు భజన కార్యక్రమములు నిర్వహించడము జరిగినది. సుబ్బారావ్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ సంస్థ ద్వారా మరియు శ్రీపాద వెంకట సుబ్బారావ్‌గారి నిర్వహణలో సాయిబాబా దేవాలయము వ్యవస్థాపకులయిన మిశ్రాజీగారు సుబ్బారావ్ గారిని సన్మానించడము జరిగినది. మిగతా టీమ్ సభ్యులందరిని ప్రశంసించడము జరిగినది. వరుసగా 2017, 2018 రెండు సంవత్సరములు వరుసగా ఈ భక్తి కార్యక్రమములు నిర్వహించడము జరిగినది.

నా పేరు కేతరాజు హైమావతిదేవి కవులూరి. నేను, మరి కొంతమంది సుబ్బారావ్స్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ సంస్థ ద్వారా గురువుగారయినటువంటి శ్రీ పాద వెంకట సుబ్బారావుగారి ఆధ్వర్యములో వారి ఆశీస్సులతో 108 దేవాలయములలో భక్తి సంగీత కార్యక్రమములు చేయడము జరిగినది. అందులో భాగంగా 100వ ప్రోగ్రామ్ విజయవాడ పట్టణ సమీపములో ఉన్నటువంటి కంకిపాడు గ్రామమునందు శ్రీ మాటూరి శివరామక్రిష్ణగారు, అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం కంకిపాడు, కృష్ణా జిల్లా మరియు శ్రీ రాంబాబుగారి ఆధ్వర్యములో నడిపిస్తునటువంటి శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానమునందు 24-3-2018 & 25-3-2018 శ్రీరామనవమి సందర్భముగా భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించడము జరిగినది. దేవస్థానము నందు మాటూరి శివరామక్రిష్ణగారు, రాంబాబుగారు మిగతా కమిటీ సభ్యులందరూ కూడ సుబ్బారావ్‌గారిని, మిగతా బృంద సభ్యులందరిని చాలా గొప్పగా సన్మానించడము, ప్రశంసించడము జరిగినది. వారికి మా అందరి సంస్థ (సుబ్బారావ్స్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్) తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము. అక్కడ పాడినవారు, కె.వై. కళ్యాణసాయి కుమార్‌గారు, కేతరాజు వేంకటేశ్వరరావ్‌గారు, కేతరాజు హైమావతిదేవి కవులూరిగారు (నేను) వై. కుమారిగారు, కె. శివయ్యగారు, కె. నిర్మలగారు కుమారి ములుగు మౌనిక, శారదగారు, లక్ష్మీభారతిగారు ఇంకా కీబోర్డు & గాయకులు సోమేశ్వరరావ్‌గారు డోలక్ సేతు కుమార్‌గారు అందరు కూడా ఈ 100వ ప్రోగ్రామ్స్ నందు పాల్గొని సంస్థకి మంచి పేరు తేవడము జరిగింది. తరువాత ఇప్పుడు 116వ ప్రోగ్రామ్స్ చాలా గొప్పగా హైదరాబాద్ నందు నిర్వహించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. 108 దేవాలయములలో చాలామంది గాయనీ, గాయకులు పాల్గొనడము జరిగినది.

ఇంకా కటక్ యందు శివరాత్రి (2017) పర్వదినమునందు ...వారి ఆధ్వర్యములో శివాలయము నందు భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించడము జరిగినది.

మరియు భువనేశ్వర్ నందు (2018)లో 18-3-2018లో తెలుగు కల్చరల్ అసోసియేషన్ నందు... వారి ఆధ్వర్యములో భక్తి సంగీత కార్యక్రమమును నిర్వహించడము కూడా జరిగినది. ఈ భక్తి సంగీత కార్యక్రమము ద్వారా మా టీమ్ సభ్యులందరము కూడ పూరీ జగన్నాథుని, భువనేశ్వర్ లింగరాజుని, ఇంకా కోణార్క్ దేవాలయమును, జాజిపూర్ గిరిజాదేవి ఆలయము చూడడము శ్రీపాద వేంకట సుబ్బారావ్‌గారి ద్వారా జరిగినందులకు మేము టీమ్ (సభ్యులందరము) కూడ సుబ్బారావ్‌గారికి మా హృదయ పూర్వక నమస్కారములను, కృతజ్ఞతలను తెలియజేస్తున్నాము.



కంకిపాడు, కృష్ణా జిల్లా (వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం)లో జరిగిన 100వ భక్తి సంగీత కార్యక్రమంలో గాయనీ గాయకులు

# గ్రహదోషాలు - శాంతులు



వి.ఎస్. మూర్తి,
బి.ఎ., బి.ఎల్.,
సెల్ : 98498 33966

మానవకోటి అందరిలోను ఒకే రూపం, ఒకే గుణం, ఒకే మనస్సు, ఒకే రకమైన జీవితగమనం, ఒకే ఆరోగ్యం, ఆనందం, బాధలు వుండవు. చివరికి కవల పిల్లల విషయంలో కూడా చాలా తేడాలు వుంటాయి. దీనికి ఒకే ఒక కారణం మనం పుట్టినప్పుడు వున్న గ్రహస్థితి, చేతుల్లో వుండే రేఖలు, ఏ ఇద్దరిలోను గ్రహస్థితి గాని, రేఖలు కాని, ఒకేరకంగా వుండవు. అలాగే కొన్ని గ్రహాలు కొంత మందికి అనుకూల ఫలితాలు ఇస్తే మరొకరికి వ్యతిరేక ఫలితాలు ఇవ్వవచ్చు. శుభగ్రహాలైనా, పాపగ్రహాలైనా ఇదే పరిస్థితి. ఒకాయన నా వద్దకు వచ్చి తన స్నేహితుడికి గురుమహాదశయోగించిందండి మరి నాకు గురుమహాదశలో అవయోగం జరిగిందండి. గురుడు శుభుడు కదా! మనిషికి మనిషికి అట్లా తేడా చేస్తాడా! అని అడిగారు. ఇక్కడ మనం చూడవలసినది శుభగ్రహమా, పాపగ్రహమా అని కాదు. ఆ గ్రహం యొక్క స్థితి (Placement). మన జాతకంలో ఏ రకంగా వుందో చూడాలి. నవగ్రహాలలో గురు, బుధ, శుక్రులు, పూర్ణచంద్రుడు శుభులు. రవి, కుజ, శని, రాహుకేతువులు క్షీణచంద్రుడు నైసర్గిక పాపులు. మన జాతకాలలో వారివారి స్థానాలు బట్టి శుభగ్రహ్యాలు దురదృష్టం కల్గించవచ్చు. అశుభగ్రహాలు అదృష్టం కలగచేయవచ్చు. గురు, శుక్ర, బుధ, చంద్రులు శుభులు కదానని పరిస్థితి జాతకంలో బాగా లేకపోతే కష్టనష్టాలు కల్గించవచ్చు. అట్లాగే పాపగ్రహాలు శుభం చేయవచ్చు.

ఆ శుభగ్రహాలు కాని, పాపగ్రహాలు కాని వారి దశలు జరుగుచున్నప్పుడు మనకు అశాంతిని, శత్రుభయాన్ని అపజయాన్ని, అనారోగ్యాన్ని, ధన, మాన, వ్యాపార, ఉద్యోగ నష్టాల్ని, కష్టాల్ని కల్గిస్తున్నప్పుడు మనం నిస్సహాయంగా ఉండడమేనా? లేదా వీటి బారినుండి తప్పించుకునేందుకు ఏదైనా ఉపశమనం వుందా? అంటే కొంతవరకు వుంది. దీనికి శాస్త్రప్రమాణాలు, ప్రత్యక్ష ప్రమాణాలు కూడా వున్నాయి. వీటి బారినుండి పూర్తి ఉపశమనం పొందలేకపోయినా తీవ్రనష్టాన్ని తగ్గించుకోవడానికి మార్గాలు వున్నాయి. ఆ బాధల నుండి ఉపశమనం పొందడానికి వివిధ రకాల క్రతువులు చేయాలి. పూర్వీకులవలె మనం యజ్ఞయాగాదులు చేయలేం. మనకి అందుబాటులో మనం చేయగల్గిన క్రతువులు చేయవచ్చు. పాపగ్రహ బాధ కల్గినప్పుడు వాటి దశావిదశలలో చేయ గల్గిన, చేయవలసిన కార్యక్రమాలు తెలుసుకుందాం. మన ఋషీశ్వరులు, జ్యోతిషపండితులు వారి అనుభవాలను, జ్యోతిశ్శాస్త్రంలోని మూల సూత్రాల ఆధారంగా మనకి వారు తెలియచెప్పిన ప్రక్రియలు మనం ఆచరించవలసినవి.

**1. దైవారాధన :** ప్రతీవారిలోను, ఆడా, మగా తేడా లేకుండా దైవారాధన, దైవచింతన వుంటుంది. ఎవరో నాస్తికులకు తప్ప. ఇంకొంత శ్రద్ధతో, లోతుగా దైవారాధన చేసుకుంటూ, అప్పుడప్పుడు దేవాలయాలు సందర్శించుకుంటూ, నమ్మిన దైవాన్ని అంతఃకరణ శుద్ధిగా నామస్మరణ, భజన, అష్టోత్తర శతనామ పఠనం చెయ్యాలి. శివాభిషేకం, సర్వ కష్టాల నుండి కాపాడుతుంది. కనీసం నెలకొక సారైనా శివాభిషేకం చేయించుకోవడం, శివదర్శనం చేయటం, ఉత్తమం, ప్రతీనెల మాసశివరాత్రినాడు చేయడం గాని, తమ గోత్రనామాలతో చేయించుకోవడంగాని చేస్తే చాలా మంచి ఫలితాలు వుంటాయి. భయం, శత్రు పీడ తొలగుతుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. గ్రహపీడ తగ్గుతుంది. ఏదీ చేయలేనివారు కనీసం రోజూ దైవనామస్మరణ, భజన చేసినా మంచి ఫలితాలు వుంటాయి.

ఈ సందర్భంలో 'ప్రత్యక్షంగా చూసిన సంఘటన వివరిస్తా... పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక గ్రామంలో ఒక మోతుబరి రైతు ఉండేవారు. వారికి 40వ ఏట కుష్టురోగం సోకింది. ఎన్ని వైద్యాలు చేయించినా తొలగలేదు. ఇక దైవప్రార్థన తప్పితేవేరే మార్గంలేదని గ్రహించి, ఒక భజన మండలి ఏర్పాటుచేసి చుట్టుప్రక్కల గ్రామాల్లో జరిగే తిరునాళ్లలో, పవళింపు సేవ-ప్రభావసేవ ఉచితంగా ప్రతిఫలాపేక్ష లేకుండా నిరాటంకంగా కొన్ని సంవత్సరాలు చేసేసరికి ఆ రోగం మాయమై పూర్తి ఆరోగ్యవంతులయ్యారు.

మా గ్రామంలో కూడా సుమారు 20–25 సంవత్సరాలు శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. అందువల్ల భగవన్నామస్మరణ మన సకల కష్టాలనుండి బయటపడవచ్చునని అర్థం అవుతుంది.

**2. గ్రహశాంతులు :** ప్రతికూల దశ, అంతర్దశలు జరుగుచున్నప్పుడు (ఎవరి జాతకరీత్యానైనా) దైవారాధనతోపాటు, ఆయా గ్రహాలకు జపం, దాన కార్యక్రమాలు చేయించాలి. ఒక్కొక్క గ్రహానికి ఒక్కొక్క సంఖ్య చొప్పున జపం చేయించాలి. రవి గ్రహానికి 6 వేలు, చంద్రుడికి 10 వేలు, కుజుడికి 7 వేలు, రాహువుకి 18 వేలు, గురునికి 16 వేలు, శనికి 19 వేలు, బుధుడికి 17 వేలు, కేతువుకి 7 వేలు, శుక్రుడికి 20 వేలు చొప్పున జపం చేయించాలి. ఏ గ్రహాలకి జపం చేయించామో ఆ గ్రహంకి సంబంధించిన దానం చెయ్యాలి. అవి రవి గ్రహానికి గోధుమలు, చంద్ర గ్రహానికి బియ్యం, కుజ గ్రహానికి కందులు, రాహు గ్రహానికి మినుములు, గురు గ్రహానికి శనగలు, శనిగ్రహానికి నువ్వులు, బుధ గ్రహానికి పెసలు, కేతు గ్రహానికి ఉలవలు, శుక్ర గ్రహానికి బొబ్బర్లు, 1 1/4 శేర్ల చొప్పున దానం ఇవ్వాలి. ఈ ప్రకారం గ్రహజపం, దానం ఇస్తే తప్పక ఆయాగ్రహాల యొక్క పీడ కొంతవరకు పరిహారం అవుతుంది.

3. రత్న (Stones) ధారణ : పైన చెప్పబడిన రెండు క్రతువులు కాకుండా వివిధ దుష్ట గ్రహపీడ పరిహారార్థం కొన్ని రకాలైన రత్నాలు (stones) ఉంగరం రూపంలో గాని, వస్తురూపంలో గాని, ధరిస్తే సత్ఫలితాలు వుంటాయి. ఆ దుష్టగ్రహ దశ జరుగుచున్నంత వరకు ధరించి ఆ తర్వాత మార్చుకోవచ్చును. వివిధ గ్రహాల పీడా పరిహార్థాం ధరించవలసిన రత్నాలు :– రవి గ్రహానికి కెంపు (Coral), చంద్రునికి ముత్యం (White Pearl) కుజునికి పగడం, రాహువుకి గోమేధికం, గురునికి పుష్యరాగము (Yellow Safire) శనికి నీలం (Blue Safire) బుధునికి పచ్చ (Emerald) కేతువుకి వైడూర్యం, శుక్రునికి వజ్రం (Diamond) ధరించాలి. ఈ రత్నాలు శరీరానికి తాకే విధంగా వస్తువులు తయారు చేయించుకోవాలి. అంటే రాయి క్రింది భాగంలో బంగారం, వెండి, రాగి, వగైరా లోహాలతో తాపడం చేయించుకోకూడదు. క్రింది భాగం ఖాళీగా వుండాలన్నమాట. ఈ రత్నాలు ధరించడం వలన శత్రు, ఋణబాధలు తగ్గడమే కాకుండా శరీర రుగ్మతులు నివారణ విషయంలో విశేష ఫలితాలు పొందవచ్చు. ఈ రాళ్లగుండా ప్రసారం అయ్యే కిరణాలు శరీరానికి తాకి శరీర రుగ్మతుల్ని పోగొడతాయి. మందులవల్ల స్వాంతన కల్గని రోగములు కూడా వీటివల్ల తగ్గుతాయి. బి.పి, హృద్రోగం, పక్షవాతం, గాస్టిక్ సమస్యలు, మానసిక వ్యాధులు ఇంకా అనేక రకములైన దీర్ఘవ్యాధులు కూడా వీటి ధారణవలన తగ్గుముఖం పడతాయి.

1. బి.పి., హృద్రోగం (Heart Problems) : జాతకంలో చతుర్ధస్థానం, కర్కాటక, సింహ రాశులు, రవి, చంద్ర, కుజ గ్రహాలు బలంగా ఉండాలి. ఇవి బలహీనంగా వుంటే కెంపు (Ruby), ముత్యం (White Pearl) పగడం ధరించాలి.

2. పక్షవాతం : శరీరంలోని నరాలు, కండరాలు దెబ్బతినడం వల్ల ఈ వ్యాధి సోకుతుంది. ముఖ్యంగా బుధగ్రహం బలహీనపడడం వల్ల మనస్సుకు కారకుడైన చంద్రుడు అస్తంగతం, నీచపట్టడం వల్ల ఈ వ్యాధి కలుగవచ్చు. దీని నివారణ నిమిత్తం పచ్చ (Emerald) ముత్యం (Moon Stone) ధరించాలి.

3. గ్యాస్టిక్ ట్రబుల్స్ : మనలో ఎక్కువ మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మానసిక ఆందోళన, అకాల భోజనం, నిద్రలేమి, మాదకద్రవ్యాలు సేవించడం మొదలైన కారణాలవల్ల ఇబ్బందులు కల్గుతున్నాయి. మనం సేవించే ద్రవాలు, తీసుకునే ఆహారం జీర్ణం కాక కడుపులో గ్యాస్ ఉత్పత్తై గ్యాస్టిక్ ట్రబుల్ వస్తుంది. దీనికి ముఖ్యంగా జీర్ణక్రియ లోపం కారణం. రవిగ్రహ దృష్టివలన జీర్ణక్రియ ప్రకోపింపబడుతుంది. రవిగ్రహం మన శరీర ఆరోగ్యానికి ముఖ్యంగా జీర్ణక్రియని కట్టుబాటు చేస్తుంది. అట్టి రవిగ్రహం మన జాతకంతో హస్తగతం అవడంగాని దుష్ట గ్రహం సంపర్కం వల్లగాని రవి క్షీణిస్తే ఈ రకమైన వ్యాధి సోకుతుంది. ఈ రవిని ఉత్తేజ పరచడానికి కెంపు (Ruby), ముత్యం (Moonstar) ధరిస్తే ఉపశమనం ఉంటుంది.

క్యాన్సర్ : మన శరీరంలోని సెల్స్ (Body Cell) విపరీత ధోరణిలో పెరిగిపోవడం వల్ల అక్కడ వాపు ఏర్పడి ట్యూమర్ (Tumer)గా అవుతుంది. ఒక రకమైన Tumers మనలో క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతాయి. తొందరలో వీటిని గుర్తించిన యెడల క్యాన్సర్ వ్యాధి నుండి బయట పడవచ్చుననే విషయం అందరికి తెలిసిందే. కాని వ్యాధి ముదిరే వరకు మనం గుర్తించలేం. కాని జాతకంలో వివిధ గ్రహ సంపుటీకరణ వలన దీనిని ముందుగా గుర్తించవచ్చు. ముఖ్యంగా చంద్రుడు ఒకే రాశిలో 3 పాపగ్రహాల వలన పీడింపబడితే క్యాన్సర్ రావడానికి చాలా అవకాశం వుంది. గురు, శని గ్రహాల మధ్య చెడు సహవాసం వుండడం కూడా దోషకారే. కుజ, శనులు 6వ స్థానంలో వున్నచో దోషమే. ముఖ్యం శని మహాదోషకారి. కనుక లేతనీలం (Light Blue) ధరించాలి. దీనిని కుడి చెయ్యి మధ్య వేలుకి ధరిస్తూ, కెంపు (Red Coral) మూడవ వేలుకి ధరించాలి. ముందుగానే గ్రహ సంపత్తి, ద్వారా తెలుసుకుని ఈ ప్రక్రియ చేసే వ్యాధి ముదరకుండా, ఇతర భాగాలకి వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చు. ఇదే విధంగా అన్ని వ్యాధులకి (జమ్‌థెరపి) Jem Therapy వుంది. మరొకసారి మిగిలిన వ్యాధుల గురించి తెలుసుకుందాం.

ఏ రత్నాలు (Stones) ఏ వేళ్లకి ధరించాలో తెలుసుకోవాలి. ఏదో వేలుకి ఏదో రత్నం వుంగరం పెట్టుకోకూడదు. మన చేతివేళ్లలోని నరాలు శరీరంలోని ఇతర భాగాలతో సంబంధం కల్గివుంటాయి. మన నరాలు మన జీవన విధానాన్ని శాసిస్తాయి. ఉదాహరణకి మన చిటికెన వేలుకి మన మోకాళ్లు, కాళ్లు, పాదాలు, రహస్య అవయవాలకి సంబంధం వుంటుంది. ఈ శరీర భాగాలకి కలిగే జబ్బులను తగిన రాళ్లు ఆవేళ్లకి ధరించాలి. చూపుడు వేలు (1st Finger) – దీనికి అధిపతిగా గురు గ్రహం వుంటుంది. ఊపిరితిత్తుల వ్యాధులు, కడుపులోని వ్యాధులు ఈ గ్రహం పరిధిలో వుంటాయి. ఈ వ్యాధుల నివారణకి ఈ వేలుకి తగిన రత్నాని ధరించాలి. పుష్యరాగం (Yellow Safir), ముత్యం (White Pearl) ఈ వేలుకి ధరించాలి. రెండో వేలు (మధ్యమ) దీనికి అధిపతి శనిగ్రహం. ఈ గ్రహం కడుపులోని చిన్న, పెద్ద పేగుల్ని (Intentions) లివరు, మెదడు, తల, మానసిక ప్రవృత్తి ఈ గ్రహం పరిధిలోకి వస్తాయి. జాతకంలో ఈ గ్రహం యొక్క స్థితి బాగా లేనప్పుడు, ఏలినాటిశని దశలోను పై సంబంధించిన వ్యాధులు, ఆందోళనలు కల్గుతాయి. శని, రాహువులకి సంబంధించిన రత్నాలు (Stones) ఈ వేలుకి ధరించాలి. అంటే నీలం, గోమేధికం రాళ్లు.

మూడవవేలు (అనామిక) దీనికి అధిపతి సూర్యుడు. కిడ్నీస్, కడుపు, Gastic Glands, రక్త ప్రసరణ మొదలగు వ్యాధులకు సంబంధించిన రాళ్లను (Stones) ఈ వేలుకి ధరించాలి. కెంపు, వైడూర్యం, పగడం, రవి, కుజ, కేతు గ్రహాల దుష్టస్థానాల స్థితివలన బాధలు కల్గుతాయి.

ఆఖరి వేలు (కనిష్ట) : బుధుడు దీనికి అధిపతి, బుధునితో శుక్రుని ప్రభావం కూడా వుంటుంది. కాళ్లు, పాదాలు, రహస్య అవయవాలు, నరాల బలహీనతల వ్యాధుల సంబంధించిన రాళ్ల (Stones) ఈ వేలుకి ధరించాలి. పచ్చ (Emerald), వజ్రం ఈ వేలుకి ధరించాలి. ఈ రత్నాలు (Stones) వాటికి సంబంధించిన వారం ధరిస్తే ఫలితం ఎక్కువగా వుంటుంది. కెంపు (Red Coral) ఆదివారం, ముత్యం (White Stone), సోమవారం, పగడం, వైడూర్యం మంగళవారం, పచ్చ బుధవారం, పుష్యరాగం గురువారం, వజ్రం శుక్రవారం, నీలం–గోమేధకం శనివారం ధరించడం మంచిది.

దైవ ప్రార్థన, గ్రహశాంతులు, రత్నాల ధారణ వలన బాధల నుండి పూర్తిగా తప్పించుకోలేకపోయినా, వానిని ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు మనలో పెరుగుతాయి. మనోధైర్యం చేకూరి మానసిక శక్తి పెరుగుతుంది. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం, వాటి వల్ల మంచి ఫలితాలు పొందడం, జరుగుతుంది. పరిస్థితులు ఇంకా దిగజారకుండా వానిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు పొందుతారు.



**రాజేశ్వర్‌రెడ్డి గంగసాని గారు**

అధ్యక్షులు, నాటా - 2018 జూలై 6 - 8

ఫిలడెల్ఫియా, యు.ఎస్.ఏ.


మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**డా॥ రాఘవరెడ్డి గారు**

నాటా ప్రెసిడెంట్ ఎలక్ట్ - ఫిలడెల్ఫియా, యు.ఎస్.ఏ.

మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ ఏ.వి.ఎన్. రెడ్డి గారు**

(హుస్టన్, టెక్సాస్, యు.ఎస్.ఏ.)

అధ్యక్షులు, నాటా - 2012

మా అమెరికాలో భారతీయులు

పత్రిక నిత్యప్రోత్సాహకులు




**డా॥ సంజీవరెడ్డి గారు**

(న్యూ ఆర్లెన్స్, యు.ఎస్.ఏ.)

అధ్యక్షులు, నాటా - 2014

మా అమెరికాలో భారతీయులు

పత్రిక నిత్యప్రోత్సాహకులు



**డా॥ మోహన్ మల్లం గారు**

(కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.)

అధ్యక్షులు, నాటా - 2016

మా అమెరికాలో భారతీయులు

పత్రిక నిత్యప్రోత్సాహకులు




**శ్రీ ఆళ్ళ రామిరెడ్డి గారు**
కల్చరల్ చైర్ నాటా 2018
ఫిలడెల్ఫియా, జూలై 6 - 8, యు.ఎస్.ఏ
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ రామసూర్యారెడ్డి గారు**
డల్లాస్, టెక్సాస్, యు.ఎస్.ఏ
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు




**శ్రీ శ్రీనివాస్ గనగోని గారు**
(న్యూ జెర్సీ, యు.ఎస్.ఏ.)
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ రవి కందిమళ్ల గారు**
(అట్లాంట, యు.ఎస్.ఏ.)
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ మోహన్‌రెడ్డి పటలోల గారు**
(న్యూజెర్సీ, యు.ఎస్.ఏ)
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



## శ్రీ బాలారెడ్డి ఇందుర్తి గారు

అట్లాంట, యు.ఎస్.ఏ.

చాలామంది వాగ్దానాలు చేస్తారు. కాని కారణాంతరాలవల్ల అవి తీర్చలేకపోతారు. కాని శ్రీ బాలారెడ్డి ఇందుర్తి గారు మాత్రం ఎన్ని విపరీతాలు వచ్చినా తను ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం సమాజ శ్రేయస్సు కోరి తన తోచిన విధంగా విద్య, వైద్య రంగానికి సేవలు అందిస్తూ ఆర్థిక సేవలు అందించడమే గాకుండా ముఖ్యంగా కళాకారులకు అనేక విధాలుగా ఆర్థిక సహాయం చేస్తూ, నాటా ఉత్సవాలకు వెళ్లిన వారిని ఎంతో గౌరవంగా చూస్తూ మంచి సత్కీర్తిని సంపాదించిన వీరు మాకు అనేక విధాలా సహాయం చేస్తూ మా అమెరికాలో భారతీయుల పత్రికకు కొన్ని సంవత్సరాలుగా చేయూతనిస్తూ సహాయ పడుతున్నారు. వీరికి అమెరికా భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలిజేస్తున్నాము.



**డా॥ రమేష్ గారు, డా॥ విజయ అప్పారెడ్డి గారు**

అట్లాంట, యు.ఎస్.ఏ.

మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ మహేందర్‌రెడ్డి ముసుగు గారు**

(న్యూ జెర్సీ, యు.ఎస్.ఏ.)

మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ శ్రీనిరెడ్డి వంగిమళ్ల గారు** (యు.ఎస్.ఏ.)

మా అమెరికాలో భారతీయులు


పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ ప్రదీప్ సామల గారు** (యు.ఎస్.ఏ.)

మా అమెరికాలో భారతీయులు

పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ రంగనాథ స్వామివారి దేవాలయం పమోనా (న్యూయార్క్, యు.ఎస్.ఏ.)**

స్వామివారికి సేవలు అందిస్తున్న ఎడమ నుంచి డా॥ మూర్తిగారు,
కుడి పక్క డా॥ వెంకట్‌గారు, దేవాలయ వ్యవస్థాపకులు మరియు ప్రధాన అర్చకులు



**అట్లాంటా శివ విష్ణు దేవాలయ అర్చకులు**
**శ్రీ మురళిగారితో (ఎడమ వైపున)**



**అత్యంత ఆత్మీయులు అందరికి సహాయం చేసే సద్గుణవంతుడు**
**కాలిఫోర్నియా మిల్పిటాస్ నివాసి ప్రముఖ పారిశ్రామికవేత్త మా**
**అమెరికా భారతీయులు పత్రికకు నిత్యప్రోత్సాహకులు**
**కుడి పక్క శ్రీ సింగ్ గారు**




మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు శ్రీ జయరాం కోమటిగారి మిత్ర బృందం (మిల్పిటాస్ కాలిఫోర్నియా, యు.ఎస్,ఏ.)



కేరమిల్ (ఇండియానా పోలీస్) గౌరవ మేయర్‌గారితో
ప్రధాన సంపాదకులు



ఇండియానా పోలీస్ మేయర్ వారు హైదరాబాద్ వచ్చిన సందర్భంలో
వారిని సత్కరిస్తున్న దృశ్యం




అత్యంత ఆత్మీయులు అనేక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహణలో ముందుండే సహృదయులు శ్రీ మూర్తిగారు వారి మిత్రులతో (డల్లాస్, టెక్సాస్, యు.ఎస్.ఏ.)



**సత్యనారాయణరెడ్డి**
**తంగిరాల**
(అట్లాంట, యు.ఎస్.ఏ.)
మా అమెరికాలో
భారతీయులు
పత్రిక
నిత్యప్రోత్సాహకులు




ప్రముఖ సినీహీరో శ్రీ బాలకృష్ణగారితో శ్రీయుతులు రవి పొట్లూరిగారు (దలైవేర్), యు.ఎస్.ఏ.
మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు




సహృదయులు, శ్రీ చండీష్‌గారు మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్య ప్రోత్సాహకులు
వారి కుమారులు, శ్రీమతిగారితో (అట్లాంటా, జి.ఏ., యు.ఎస్.ఏ.)



అనేక వృద్ధాశ్రమాలను రూపకల్పన చేసి ఎన్నో ఆశ్రమాలకు
తన సేవలందిస్తూ ఆశ్రమ స్థాపనే తన జీవిత ధ్యేయంగా
కృషి చేస్తున్న మహనీయులు
శ్రీ భాస్కర్‌రావుగారు, హైదరాబాద్.



**బెంగళూరు నుంచి వచ్చి డెట్రాయిట్,**
**యు.ఎస్.ఏ.లో**
**స్థిరపడి అనేక సామాజిక కార్యక్రమాలలో**
**పాల్గొంటూ అనేక రకాలుగా ఆర్థిక సహాయం**
**చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న అటార్నీ**
**సహృదయులు మా అమెరికాలో భారతీయులు**
**పత్రికకు నిత్య ప్రోత్సాహకులు**
**శ్రీ అమరనాథ్ గౌడ్‌గారు**



ప్రముఖ సినీహీరో శ్రీ బాలకృష్ణగారితో అమెరికాలో భారతీయులు పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీపాద వెంకట సుబ్బారావుగారు (నాటా ఉత్సవాల సందర్భంగా)



కేరమిల్ (ఇండియానా పోలీస్) గౌరవ మేయర్‌గారితో, ప్రముఖ నాట్యాచార్యులు ఇండియానా పోలీస్‌లో నృత్య శిక్షణాలయం నిర్వహిస్తూ ఎంతో మంది నర్తకులను తయారు చేస్తూ అనేక ప్రోగ్రాంలు ప్రదర్శిస్తున్న శ్రీ గ్రెగరి హెన్‌కాక్‌గారు మరియు శ్రీపాద వెంకట సుబ్బరావుగారు



ఎన్నో గొప్ప తెలుగు చిత్రాలు నిర్మించి ఎంతో మంది నటులకు, నటీమణులకు, దర్శకులకు గొప్పగొప్పగా అవకాశాలు కల్పించి చిత్ర నిర్మాతలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ దిల్ రాజు గారు (హైదరాబాద్)



సన్నివేల్ టెంపుల్ ప్రధాన అర్చకులు సహృదయులు శ్రీ బాలకృష్ణగారు (సన్నివేల్, యు.ఎస్.ఏ.)



ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియానా పోలిస్ హిందూ దేవాలయ పూర్వ చైర్మన్, సహృదయులు మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు శ్రీ డా॥ మర్రి సత్యనారాయణరెడ్డిగారు, ఇండియానా పోలిస్, యు.ఎస్.ఏ.



అట్లాంటలో శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానాన్ని తన తండ్రిగారితో పాటు నిర్మించి నిత్య సేవలు ఆ స్వామివారికి అందజేస్తూ అందరిచేత శహభాష్ అనిపించుకుంటున్న అర్చకుడు మరియు ఆలయ నిర్మాణ దక్షుడు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు మంత్రివర్యులు



గౌ॥ శ్రీ కొల్లు రవీంద్రగారు



గౌ॥ శ్రీ నారా లోకేష్‌గారు



గౌ॥ శ్రీ నక్కా ఆనంద్‌బాబుగారు



గౌ॥ శ్రీ అఖిల ప్రియ గారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు సీనియర్ మంత్రివర్యులు



గౌ॥ శ్రీ నాయిని నర్సింహ్మారెడ్డిగారు




గౌ॥ శ్రీ కె. తారకరామారావుగారు



గౌ॥ శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు



గౌ॥ శ్రీ జూపల్లి కృష్ణారావుగారు




తెలుగు గడ్డలో పుట్టి అమెరికా వెళ్లి అత్యంత ఉన్నతమైన పదవిని న్యూజెర్సీలో అసెంబ్లీ మ్యాన్‌గా డిప్యూటీ స్పీకర్‌గా సంపాదించి ఎంతోమందికి సేవలందిస్తూ ఏ కార్యక్రమానికి ఎవరు పిలిచినా కాదనకుండా ఎన్ని పనులు ఉన్నా ఆ కార్యక్రమానికి హాజరై వారికి తనదైన రీతిలో ప్రోత్సహిస్తూ వస్తున్న శ్రీయుతులు గౌ॥ శ్రీ ఉపేంద్ర చివుకులగారితో ప్రధాన సంపాదకులు శ్రీపాద వెంకట సుబ్బారావుగారు